కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ బుధవారం 27 నవంబర్ 2024
సంపుటి: 14, సంచిక: 238, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## ఏపీలో మోగిన ఎన్నికల నగారా

ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాలు
డిసెంబర్ 20న పోలింగ్, అదే రోజు కౌంటింగ్




2

## అటకెక్కిన ఐలమ్మ భవన నిర్మాణం

మేడిపల్లిలో రెండు ఎకరాల స్థలం ఏమైంది : రాజేశ్వరి



హైదరాబాద్ నవంబర్ 26 (నిఘా న్యూస్) గత బిఆర్ఎస్ ప్రభుత్వం వెనకబడిన కులాలకు అభివృద్ధి భవనాల నిర్మాణం పేరుతో అనేక కుల సంఘాలకు స్థలాలను కేటాయించడం అందరికీ తెలిసిన విషయమే. అందులో భాగంగా రజకుల

# రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేస్తున్న మోడీ పరివార్

## రాజ్యాంగాన్ని కాపాడుతున్న గాంధీ పరివార్



## దేవుళ్ల మీద ఒట్లు... హామీలకు తూట్లు

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ విజయం ఖాయం
రేవంత్ రెడ్డి సీఎం పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు
కేసీఆర్‌ను తిట్టటమే రేవంత్ ఎజెండా
దీక్షాదివస్ సన్నాహక సమావేశంలో కేటీఆర్

సిరిసిల్ల నవంబర్ 26 (నిఘా న్యూస్) ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సరే బీఆర్ఎస్ భారీ విజయం సాధించడం ఖాయమని కేటీఆర్ అన్నారు. సిరిసిల్లలో దీక్షాదివస్ సన్నాహక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రేవంత్ రెడ్డి సీఎం పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటిదేనని, ఢిల్లీ వాళ్లకు కోపం వస్తే ఆయన పదవి ఊడుతదన్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేమన్నారు. కానీ నాలుగేళ్లు వేచి చూడాల్సిందేనన్నారు. సిరిసిల్లలో ప్రజలు ఛీ కొట్టిన సరే అధికారులను అడ్డం పెట్టుకొని ఎగురుతున్న కాంగ్రెస్ సన్నాసులను గుర్తుపెట్టుకుంటామన్నారు. మొన్న సీఎం వేములవాడకు వచ్చాడని నాలుగు మంచి మాటలు చెబుతాడనుకున్నానన్నారు. బాలల దినోత్సవమైనా, రాజీవ్ సద్భావన యాత్ర అయినా, ఆయన పుట్టిన రోజు అయినా వేములవాడలో మీటింగ్ అయినా సరే కేసీఆర్‌ను తిట్టటమే పని అని, దేవుళ్ల మీద ఒట్లు, హామీలకు తూట్లు, కేసీఆర్‌పై తిట్లు ఇవి తప్ప నువ్వేం పీకినవ్ అంటూ మండిపడ్డారు. ప్రజల దగ్గరకు పోతే జనాలను సీఎంను ..మిగతా 2లో



## ఇచ్చిన మాట ప్రకారం కులగణన

కులగణనతోనే ఆర్థిక, సామాజిక న్యాయం
రాహుల్ మాట మేరకు తెలంగాణలో విజయవంతం
ఏఐసీసీ సంవిధాన్ రక్షణ అభియాన్ కార్యక్రమంలో సీఎం రేవంత్
ఢిల్లీలో బిజీగా రేవంత్... కేంద్ర మంత్రులతో భేటీ

న్యూఢిల్లీ, నవంబర్ 26 (నిఘా న్యూస్) తెలంగాణలో ఇచ్చిన మాట ప్రకారం కుల గణన చేపడుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సంవిధాన్ రక్షణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు, దళితులకు, ఆదివాసులకు భూ చట్టాలు తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. భారత్ జోడో యాత్ర పేరిట రాహుల్ గాంధీ అన్ని వర్గాల ప్రజలను కలుస్తూ వారి ఇబ్బందులు తెలుసుకున్నారని అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో రిజర్వేషన్లు అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని కాపాడేందుకు గాంధీ పరివార్ ఉందని.. రాహుల్ గాంధీకి అండగా తాము ఉన్నామని వ్యాఖ్యానించారు. రైతుల తరఫున నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ అందోళన చేశారని.. అందుకే కేంద్రం నల్ల చట్టాలను వెనక్కి తీసుకుందని వివరించారు. తెలంగాణ సర్కార్ ప్రతిష్ఠాత్మకంగా కులగణన చేపట్టింది. కొన్ని చోట్ల ఇప్పటికే ప్రజల నుండి వివరాలు నమోదు చేసుకుంది. మంత్రులు, ప్రజాప్రతినిధులు, ..మిగతా 2లో

## దేశంలో ప్రపంచ స్థాయి... మౌలిక సదుపాయాలు



రాజ్యాంగంతో సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధి లక్ష్యాలను అందుకున్నాం
ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి

న్యూఢిల్లీ నవంబర్ 26 (నిఘా న్యూస్) భారత రాజ్యాంగానికి 75 ఏళ్లు నిండిన సందర్భంగా ఢిల్లీలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 75 ఏళ్ల సంస్మరణ పోస్టేజ్ స్టాంప్‌ను, ఓ నాణాన్ని రిలీజ్ చేశారు. ఉభయ సభలను ఉద్దేశించి పార్లమెంట్ ..మిగతా 2లో

## ఉగ్రవాదానికి భారత్ బదులిస్తుంది



సుప్రీం కోర్టులో రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ నవంబర్ 26 (నిఘా న్యూస్) భారతదేశం రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్ళు గడిచింది. దీనిని పురస్కరించుకుని ఢిల్లీలోని సుప్రీంకోర్టులో ఓ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో ప్రధాని మోదీతో పాటూ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా కూడా పాల్గొన్నారు. రాజ్యాంగమే మనకు మార్గదర్శి. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్ళయింది. భారత రాజ్యాంగం కాల పరీక్షకు నిలిచింది. రాజ్యాంగం అంటే కేవలం పత్రం కాదు.. ప్రజాస్వామ్య దీపిక. రాజ్యాంగం, రాజ్యాంగ నిర్మాతలకు శిరస్సువంచి నమస్కరిస్తున్నా అంటూ మోదీ మాట్లాడారు. దేశంలో అన్ని చోట్లా ..మిగతా 2లో

## ఈవీఎంలు వద్దు.. బ్యాలెట్ పేపరే ముద్దు

ఎలక్ట్రానిక్ ఓటింగ్ ఓటింగ్‌లో అవకతవకలు
కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే
ఈవీఎంలపై ఫిర్యాదులను ప్రోత్సహించదల్చుకోలేదని
కేఏ పాల్ పిటిషన్‌ను కొట్టివేస్తూ సుప్రీం తీర్పు




న్యూఢిల్లీ నవంబర్ 26 (నిఘా న్యూస్): ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లతో ఓటింగ్‌లో అవకతవకలు జరుగుతున్నాయని, వాటికి బదులుగా ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్స్‌నే వినియోగించాలని కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన అభిప్రాయాన్ని వెల్లడిరచారు. ఈవీఎంలలో ఎలాంటి లోపాలు లేవని, ఈవీఎంలకు వ్యతిరేకంగా వచ్చే ఫిర్యాదులను తాము ఎంటర్‌ట్కెన్ చేయదల్చుకోలేదని కేఏ పాల్ పిటిషన్‌ను కొట్టివేస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన రోజే ఖర్గే ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. 'ఈవీఎంలను పక్కన పెట్టాలంటే మనం అందరం ..మిగతా 2లో

## ప్రజాస్వామ్యానికి రాజ్యాంగమే రక్ష



అంబేద్కర్ ఆశయాలు నెరవేరుద్దాం... సమానత్వం సాధిద్దాం
రాజ్యాంగ దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి, నవంబర్ 26 (నిఘా న్యూస్) ప్రజాస్వామ్యానికి రాజ్యాంగమే రక్ష.మన రాజ్యాంగం ఎంతో ధృడమైనది. దానికి ఎవరూ ఏమి చేయలేరని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అరాచకశక్తులు అధికారంలోకి వచ్చి రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తే ప్రజలు రాజ్యాంగం ఇచ్చిన ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. తమ ప్రభుత్వం రాకతో రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి పునరుజ్జీవనం వచ్చింది. స్వాతంత్ర్యనికి పూర్వం ఎన్నో అసమానతల నుంచి సమానత్వం దిశగా భారత దేశం అడుగులు వేస్తోందంటే దానికి రాజ్యాంగం నిర్దేశించిన మార్గంతోనే సాధ్యమవుతోంది. సమాజంలోని ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగ స్ఫూర్తితో నడచుకోవాల్సి ఉంటుందని సీఎం చంద్రబాబు చెప్పారు. భారత రాజ్యంగ దినోత్సవ వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు.



## డిసెంబర్ 4న పెద్దపల్లిలో విజయోత్సవ సభ

తొమ్మిది వేల మందికి నియామక పత్రాలు అందజేత

2

## ధాన్యం కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి ఆదేశం

2



## ఇజ్రాయెల్‌పై హెజ్బొల్లా బాంబుల దాడి

ఏకంగా 250 రాకెట్ల ప్రయోగం

## రైతు పండుగపై మంత్రుల సమీక్ష



హైదరాబాద్ నవంబర్ 26 (నిఘా న్యూస్) ఈనెల 28, 29, 30 తేదీల్లో మహబూబ్ నగర్‌లో నిర్వహించే రైతు పండుగ ఏర్పాట్లపై రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజానర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావులు సమీక్ష నిర్వహించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు కలసి పనిచేయాలని మంత్రులు సూచించారు. ఈ రాష్ట్ర స్థాయి సదస్సుకు వాహనాల పార్కింగ్, ట్రాఫిక్, స్టాళ్ళ ఏర్పాటు, రైతులకు అవగాహన తదితర కార్యక్రమాలు పకడ్బందీగా చేపట్టాలని సీఎస్ శాంతికుమారికి సూచించారు.

## యాదగిరిగుట్టలో డ్రగ్స్ కలకలం



యాదగిరిగుట్ట నవంబర్ 26(నిఘా న్యూస్) డ్రగ్స్ మహమ్మారి ఇప్పుడు యాదగిరిగుట్టను కూడా తాకింది. ఎవ్వరూ ఊహించని విధంగా యాదగిరిగుట్ట మండలం రామాజీపేట యాదాద్రి లైఫ్ సైన్సెస్ కెమికల్ ఫ్యాక్టరీలో భారీగా డ్రగ్స్ తయారు చేస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. పోలీసుల అదుపులో ఆరుగురు ..మిగతా 2లో

## ఇస్లామాబాద్‌లో... షూట్ ఎట్ సైట్ ఆర్డర్స్

తెహ్రీక్-ఏ-ఇన్సాఫ్ పార్టీ నిరసనల్లో ఆరుగురు మృతి



2



## దేశంలో ప్రపంచ స్థాయి...
# మౌలిక సదుపాయాలు

మొదటి పేజీ తరువాయి...

సెంట్రల్ హాల్‌లో ఆమె ప్రసంగించారు. గత కొన్నేళ్ల నుంచి సమాజంలో అన్ని రంగాల కోసం, ముఖ్యంగా బలహీన వర్గాల సంక్షేమం గురించి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకున్నట్లు ఆమె చెప్పారు. పేదలకు ఇండ్లు లభిస్తున్నాయని, దేశంలో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల కల్పన జరుగుతున్నట్లు ఆమె తెలిపారు. మన రాజ్యాంగం సజీవమైన, ప్రగతిశీల పత్రం అని పేర్కొన్నారు. మన రాజ్యాంగం ద్వారా సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి లాంటి లక్ష్యాలను అందుకున్నట్లు రాష్ట్రపతి ద్రౌపది వెల్లడించారు. గత కొన్నాళ్లుగా అనేక కీలకమైన మార్పులు జరిగాయని, జీఎస్టీతో పాటు భారతీయ న్యాయ సంహిత అమలు జరిగినట్లు చెప్పారు. వెనుకబడిన తరగతుల ప్రజల కోసం కూడా ప్రభుత్వం అసాధారణ రీతిలో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఆరోగ్యం, ఇండ్లు, ఆహారానికి చెందిన భద్రత పేద ప్రజలకు దక్కినట్లు ఆమె వెల్లడించారు. మైథిలీ, సంస్కృత భాషల్లో కూడా రాజ్యాంగాన్ని ఆమె ఆవిష్కరించారు.

## అటకెక్కిన
# ఐలమ్మ భవన నిర్మాణం

మొదటి పేజీ తరువాయి...

కోసం మేడిపల్లిలో రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించి అక్కడ రజక అభివృద్ధి భవనం నిర్మాణం చేస్తామని హామి ఇచ్చింది. అయితే కేవలం హామీలకే పరిమితమయిన వాగ్దానం ఇప్పటి వరకు కూడా అమలు జరగడం లేదని బీజేపీ రజక సెల్ రాష్ట్ర కన్వీనర్, తెలంగాణ రజక మహిళా సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు మల్లిశ్వరపు రాజేశ్వరి విమర్శించారు. అప్పటి బి ఆర్ ఎస్ పార్టీతో అంటకాగిన కొద్దిమంది రజక నాయకులు భవన నిర్మాణం అయిపోతుంది అన్నట్టు హడావుడి చేసి ఏదో సాధించినట్లు సంబరాలు చేసుకున్నారు. బి ఆర్ ఎస్ పార్టీలో ఉన్న రజక నాయకులు ,ఇతర పార్టీలలో ఉండి బిఆర్ఎస్ పార్టీతో అంట కాగిన నేతలు ఐలమ్మ భవన నిర్మాణం పరిస్థితి ఎంటో రజక జాతికి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని ఆమె ఎద్దేవా చేశారు. భవన నిర్మాణం సంగతేమో గాని అసలు భవనం కోసం ఇచ్చిన రెండు ఎకరాల స్థలం మేడిపల్లి లో ఉందా లేదా ఉప్పల్ భాగాయత్ లో ఉందా ,అసలు ఉందొ లేదో తెలవని పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో బి ఆర్ ఎస్ పార్టీ అధికారం కోల్పోయి కాంగ్రెస్ అధికారం చేపట్టగానే మళ్ళీ కొద్దిమంది అవకాశవాద రజక నాయకులు ఐలమ్మ భవన నిర్మాణ స్థలం కోసం హడావుడి చేసిన కాంగ్రెస్ నాయకులు పట్టించుకున్న పాపాన పోలేదు. రజకులకు ఇచ్చిన హామీలు అటకెక్కుతున్న గాని కాంగ్రెస్ పార్టీతో అనుకూలంగా మెలుగుతున్న రజక నాయకులు కూడా నోరు మెదపడం లేదు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక దోభి ఘాట్లు ఆక్రమణలకు గురి అవుతున్నాయని ముఖ్యంగా చిలకల గూడ ధోభిఘాట్ లో డబుల్ బెడ్రూమ్ ఇళ్లు నిర్మించినప్పటికి ఇప్పటి అతీగతీ లేని పరిస్థితి ఉంది. ప్రభుత్వాలు ఎన్ని మారిన రజకుల జీవితాల్లో మార్పు రావడం లేదని ఇటువంటి పరిస్థితిల్లో రజకుల అభివృద్ధి ఇంకా ఎలా జరుగుతుందో చెప్పాలని ఆమె నిలదీశారు.

## ఉగ్రవాదానికి
# భారత్ బదులిస్తుంది

మొదటి పేజీ తరువాయి...

రాజ్యాంగమే అమలు అవుతుందని గట్టిగా చెప్పారు. జమ్మూ-కాశ్మీర్‌లో ఇప్పుడు రాజ్యాంగం పూర్తిగా అమలులోకి వచ్చింది. ఇప్పుడు అక్కడ ఉగ్రవాదానికి ధీటుగా బదులిస్తామని మోదీ హెచ్చరించారు. అన్నింటికన్నా, అందరికన్నా దేశమే ముందు అన్న భావనను రాజ్యాంగం సజీవంగా ఉంచుతుంది అని మోదీ అన్నారు. ముంబయి మారణ హోమం దుర్ఘటన ఇదే రోజు జరిగింది.. ఆ విషాద ఘటనలో మృతిచెందిన వారికి నివాళు లర్పిస్తున్నా అని అన్నారు

## ఈవీఎంలు వద్దు..
# బ్యాలెట్ పేపరే ముద్దు

మొదటి పేజీ తరువాయి...

ఒక్కతాటిపైకి రావాల్సిన అవసరం ఉంది. నేను ఎన్నికల గురించి మాట్లాడాలనుకోవడం లేదు. అయితే ఈవీఎంల కారణంగా పేద, బడుగు బలహీన వర్గాల ఓట్లు వృథా అవుతున్నాయి. వాళ్లంతా బ్యాలెట్ పేపర్ ఓటింగ్‌నే కోరుకుంటున్నారు' అని ఖర్గే చెప్పారు. ఢిల్లీలోని తల్కతోరా స్టేడియంలో జరిగిన సంవిధాన్ రక్షక్ అభియాన్ కార్యక్రమంలో ఖర్గే మాట్లాడారు. 'ఈవీఎంలు వాళ్ల దగ్గరే పెట్టుకోనివ్వండి. మాకు ఈవీఎంలు వద్దు. మేం బ్యాలెట్ పేపర్‌తో జరిగే ఓటింగ్‌ను కోరుకుంటున్నాం.' అని ఖర్గే అన్నారు. బ్యాలెట్ పద్ధతిలో ఓటింగ్ కోసం రాహుల్‌గాంధీ మరోసారి భారత్ జోడో యాత్ర చేయాలని ఖర్గే కోరారు. బ్యాలెట్ పేపర్ ఓటింగ్ అవసరంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తామని అన్నారు. అందుకోసం ఇతర రాజకీయ పార్టీలతో మాట్లాడుతామని చెప్పారు.

# యాదగిరిగుట్టలో డ్రగ్స్ కలకలం

మొదటి పేజీ తరువాయి...

నిందితుల ఉన్నట్లు సమాచారం. యాదగిరిగుట్ట నుండి హైదరాబాద్ తరలిస్తుండగా భువనగిరి మండలం గూడూరు టోల్ గేట్ వద్ద పోలీసులకు పట్టుబడ్డ డ్రగ్స్ ముఠా సభ్యులు. గతకొంత కాలంగా గుట్టు చప్పుడు కాకుండా ఎపిడ్రిన్ అనే డ్రగ్ తయారీ చేస్తున్నట్లు సమాచారం. యాదగిరిగుట్ట కేంద్రంగా తయారు చేస్తున్న ఈ డ్రగ్ నీ హైదరాబాద్, ముంబై తరలిస్తున్నట్లు తెలుస్తోంది. నిన్నటి నుండి యాదాద్రి భువనగిరి డిసిపి ఆధ్వర్యంలో సోదాలు కొనసాగుతున్నాయి.

## ఏపీలో మోగిన
# ఎన్నికల నగారా

**న్యూఢిల్లీ నవంబర్ 26 (నిఘా న్యూస్)** ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికల నగారా మోగింది. రాష్ట్రంలో మూడు రాజ్యసభ స్థానాలకు ఖాళీలు ఏర్పడటంతో ఆయా స్థానాలకు ఎన్నికలను నిర్వహించేందుకు ఈసీ నోటిఫికేషన్ విడుదల చేసింది. డిసెంబర్ 3 నుండి 10 వరకు ఎన్నికల నామినేషన్లను స్వీకరించనున్నారు. 11 న నామినేషన్ల పరిశీలన, 13 న ఉపసంహరణ, 20 వ తేదిన పోలింగ్ నిర్వహించి అదే రోజున ఓట్లను లెక్కించనున్నట్లు నోటిఫికేషన్ లో ఈసీ పేర్కొంది.

# రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేస్తున్న మోడీ పరివార్

మొదటి పేజీ తరువాయి...

కలెక్టర్లు క్షేత్రస్థాయిలో సర్వేను పర్యవేక్షిస్తూ సర్వే సిబ్బందికి మార్గనిర్దేశం చేస్తున్నారు. సర్వేలో మొత్తం 85 వేల మంది ఎన్యుమరేటర్లు, 8,500 మంది సూపర్‌వైజర్లు పాల్గొంటున్నారు. ఇంటి నంబరు, యజమాని పేరు నమోదు చేసే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు పాల్గొంటున్నారు. ప్రతి కుటుంబంలో సభ్యులందరి ఫోన్, ఆధార్ నంబర్లు సహా సమస్త వివరాలతో కూడిన 75 ప్రశ్నలను అడిగి నమోదు చేసుకుంటున్నారు. రాష్ట్రంలో మొత్తం 1,17,44,954 కుటుంబాలున్నాయని.. ఇళ్లను 87,092 ఎన్యూమరేషన్ బ్లాక్‌లుగా విభజించి కులగణన చేపట్టినట్లు రాష్ట్ర ప్రణాళిక శాఖ తెలిపారు. అన్ని వర్గాలకు సామాజిక న్యాయం కాంగ్రెస్?తోనే సాధ్యమని, రాహుల్ గాంధీ నాయకత్వంలో అందరికి సామాజిక న్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తదితర కీలక నేతలు హాజరయ్యారు. దేశంలో రాజ్యాంగ పవిత్రతను కాపాడిరది కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. గాంధీ పరివార్ రాజ్యాంగాన్ని కాపాడే ప్రయత్నం చేస్తుంటే.. మోడీ పరివార్ రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేస్తోందని ఫైర్ అయ్యారు. రాజ్యాంగ పరిరక్షణలో రాహుల్ గాంధీ వెంట దేశ ప్రజలంతా ఉన్నారన్నారు. ప్రతి ఒక్క వర్గానికి కాంగ్రెస్ పార్టీ న్యాయం చేసిందని.. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు కాపాడిరది కాంగ్రెస్సేనని వ్యాఖ్యానించారు. కుల గణనతోనే ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులు తెలుస్తాయని.. ఇందుకోసమే దేశవ్యాప్తంగా కుల గుణన కోసం కాంగ్రెస్



ప్రయత్నిస్తోందని తెలిపారు. దేశంలో సామాజిక న్యాయాన్ని అందించింది ఒక్క కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట ప్రకారమే తెలంగాణలో కుల గణన చేపట్టామని.. కుల గణన సర్వే ఇప్పటి వరకు 92 శాతం పూర్తి అయ్యిందని వెల్లడిరచారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జన గణన సర్వేలోనూ కులాల లెక్కలు తీయాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

**కేంద్రమంత్రులను కలిసిన సీఎం బృందం**

ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమర్‌రెడ్డి ఎంపీలతో కలసి మంగళవారం సాయంత్రం రక్షణశాఖమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడును వేర్వేరుగా కలిశారు. హైదరాబాద్‌లో



ఈసా, మూసీ నదుల సంగమ స్థలంలోని బాపూ ఘాట్ అభివృద్ధికి రక్షణ శాఖ పరిధిలోని 222.27 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని ఈ సందర్భంగా రక్షణమంత్రిని కోరారు. మహాత్మా గాంధీ చితాభస్మాన్ని కలిపిన చోట ఏర్పాటు చేసిన బాపూ ఘాట్‌ను ప్రపంచ స్థాయిలో గాంధీ తాత్వికతను చాటే కేంద్రంగా తీర్చిదిద్దాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని రాజ్‌నాథ్‌సింగ్‌కి సీఎం తెలిపారు. బాపూ ఘాట్ వద్ద గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, మెడిటేషన్ విలేజ్, చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ల్యాండ్ స్కేప్ ఘాట్లు, శాంతి విగ్రహం, మ్యూజియంలతో గాంధీ సరోవర్ ప్రాజెక్టును చేపట్టనున్నామని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. ఇందుకోసం రక్షణ శాఖ భూమిని బదిలీ చేయాలని రాజ్‌నాథ్‌సింగ్‌ను విజ్ఞప్తి చేశారు.

# ఇస్లామాబాద్‌లో షూట్ ఎట్ సైట్ ఆర్డర్స్

## తెహ్రీక్-ఏ-ఇన్సాఫ్ పార్టీ నిరసనల్లో ఆరుగురు మృతి

**ఇస్లామాబాద్ నవంబర్ 26 (నిఘా న్యూస్):** పాకిస్థాన్ మాజీ ప్రధాని, తెహ్రీక్ -ఏ- ఇన్సాఫ్ (పీటీఐ) అధినేత ఆ పార్టీ మద్దతుదారులు చేపట్టిన భారీ నిరసన హింసాత్మకంగా మారింది. ఈ ఘటనలో నలుగురు పారామిలిటరీ సిబ్బంది, ఇద్దరు పోలీసులు మృతి చెందారు. దాదాపు 100మంది సెక్యూరిటీ సిబ్బంది గాయపడ్డారు. నిరసనలు హింసాత్మకంగా మారడం వల్ల, రాజధాని ఇస్లామాబాద్ ప్రాంతంలో ప్రభుత్వం భద్రతా చర్యలు కట్టుదిట్టం చేసింది. కనిపిస్తే కాల్చేయమని ఆర్మీకి ఆదేశాలు జారీ చేసింది. దీంతో ముందు జాగ్రత్తగా రాజధాని ఇస్లామాబాద్‌లోని విద్యాసంస్థలకు మంగళవారం సెలవు ప్రకటించారు. మంగళవారం కూడా పీటీఐ మద్దతుదారుల నిరసనలు కొనసాగుతున్నాయి. ఇస్లామాబాద్, రావల్పిండికి వెళ్లే ప్రధాన రహదారులను మూసివేసిన ప్రభుత్వం, పెద్దఎత్తున భద్రతబలగాలను మోహరించింది. ఆయా నగరాలకు వెళ్లే రైళ్లు, మెట్రో బస్సుల సర్వీసులను కూడా నిలిపివేసింది. ఇస్లామాబాద్‌లోకి ప్రవేశించకుండా అడ్డుకున్న పోలీసులపై ఆందోళనకారులు దాడి చేశారు. ఈ ఘనటలో ఐదుగురు భద్రతాసిబ్బంది మృతి చెందారు. మరోవైపు పంజాబ్ ప్రావిన్స్‌లో ఒక పోలీసు అధికారి మరణించగా, మరో 119మంది తీవ్రంగా గాయపడ్డారని పోలీసులు తెలిపారు. 22 పోలీసు వాహనాలకు నిప్పంటించారని చెప్పారు. ఆందోళనకారుల్లో నలుగురు మృతి చెందినట్లు ప్రకటించారు. ఇమ్రాన్ భార్య బుష్రాబీబీ నేతృత్వంలో ఆదివారం మొదల్కెన నిరసన ప్రదర్శన ఇస్లామాబాద్ చేరింది. ఇమ్రాన్ జ్కెలు నుంచి విడుదలయ్యాకే తాము ఇంటికి వెళ్తామంటూ ఆయన భార్య బుష్రాబీబీ పేర్కొనటం వల్ల పీటీఐ శ్రేణులు బ్యారికేడ్లను దాటుకొని ఇస్లామాబాద్‌లోకి ప్రవేశించారు. ఆందోళనకారులను అడ్డుకున్న పోలీసులపై హింసాత్మక దాడులకు పాల్పడుతున్నారు. దీంతో ఆందోళన కారులపై పోలీసులు లాఠీఛార్జ్ చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే భద్రతా సమస్యలు ఉన్న ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలను ప్రభుత్వం నిలిపివేసింది. అయితే ఇది ఎంతకాలం ఉంటుందని స్పష్టం చేయలేదు. పీటీఐ అధినేత ఇమ్రాన్‌ఖాన్ 150కి పైగా క్రిమినల్ కేసుల్లో జ్కెల్లో ఉన్నారు.

## దేవుళ్ల మీద ఒట్లు...
# హామీలకు తూట్లు

మొదటి పేజీ తరువాయి...

ఛీ కొట్టే పరిస్థితి ఉందన్నారు. కొడంగల్‌లో రైతులకు దగ్గరకు వెళ్లలేని పరిస్థితి రేవంత్‌ది అంటూ విమర్శించారు. నేరెళ్లలో ఒక సంఘటన జరిగింద ని, బాధితులకు న్యాయం చేసేందుకు తాను ప్రయత్నం చేశానన్నారు. వాళ్ల ను కలిశానని వీల్కెనంత వరకు సాయం చేశానన్నారు. మీరు రాజకీయం చేసే ప్రయత్నం చేశారని నెరెళ్ల ప్రజలంతా మొన్నటి ఎన్నికల్లో మాకే అత్యధిక ఓట్లు వేశారన్నారు. ప్రజాస్వామ్యంలో పాలకులు అంటే ప్రజలతో తిట్లు తిన్నా సరే వారి మనసు గెలుచుకునే ప్రయత్నం చేయాలంటూ చురకలంటించారు. కొడంగల్‌లో రైతులు ఏం అడిగారు. తమ భూములకు ఎక్కువ డబ్బులు ఇవ్వాలని కోరారన్నారు. తొమ్మిది నెలలుగా నిరసన చేస్తున్నారని ధర్నాలు చేస్తున్నారన్నారు. అయినా వాళ్లకు సీఎం సమయం ఇవ్వలేదన్నారు. సీఎం తమ్ముడు, మంత్రులు ఎవ్వరూ వాళ్లు బతిమాలినా పట్టించుకోలేదన్నారు. ఆఖరికి కలెక్టర్ ప్రజాభిప్రాయ సేకరణకు వెళితే నిరసన తెలిపారని, అదే రేవంత్ రెడ్డి పోయి ఉంటే ఉరికించి ఉరికించి కొట్టేవారన్నారు. సీఎం కేవలం అదానీ, తన అన్న, అల్లుడు, బావమరిదికి అమృతం పంచేందుకు మాత్రమే పని చేస్తున్నాడని ప్రజల కోసం ఏమీ చేయలేదంటూ మండిపడ్డారు. 28 సార్లు ఢిల్లీకి పోయిండని, ఫ్లైట్ ఛార్జీలు వృథా తప్ప 28 రూపాయలు కూడా తీసుకురాలేదనన్నారు. ఎనిమిది 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచారని వారంతా 8 రూపాయల నిధులు లేదన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్, బీజేపీ చేస్తున్న పనులను గమనిస్తున్నా రన్నారు. హైదరాబాద్‌లో ఓ ఆటో డ్రైవర్‌తో మాట్లాడితే ఈ ప్రభుత్వం పోయేందుకు ఏదైనా ఉపాయం లేదా అడుగుతున్నాడన్నారు. ఒకసారి ఓటు వేస్తే ఐదేళ్లు శిక్ష పడాలని అంటున్నాడని తప్పదు మరో నాలుగేళ్లు వీళ్లు పీక్క తింటూనే ఉంటారన్నారు. ఈ ముఖ్యమంత్రికి కనీస అవగాహన, పరిజ్ఞానం కూడా లేదన్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా సిరిసిల్లలో నేతన్నలు ఉ న్నారన్నారు. మరి ఇక్కడ పెట్టాల్సిన నూలు డిపోను తీసుకొని పోయి వేముల వాడలో పెట్టిండంటూ ప్రశ్నించారు. గుండుకు దెబ్బ తాకితే మోకాలి మందు పెట్టినట్లుగా ఉందన్నారు. ఇంతా తెలివైన వాళ్లు ఉండటం మన అదృష్టమ న్నారు. ఏడాది పాలనలో ముఖ్యమంత్రిని ప్రజలు ఇన్ని తిట్లు తిట్టటం నేను ఎప్పుడు చూడలేదన్నారు. మీడియా, యూట్యూబ్ వాళ్లు మైక్ పెడితే చాలు ఏమాత్రం సంకోచించకుండా రేవంత్ రెడ్డిని పొట్టు పొట్టు తిడుతున్నార న్నారు. ఆ తిట్లు విన్నాక రేషం ఉన్నోడ్కెతే బిల్డింగ్ మీది నుంచి దూకి చస్తాడన్నారు. కానీ, రేవంత్ రెడ్డి కాబట్టి నడిచిపోతోందన్నారు. ఏడాదిలోపే ప్రభుత్వంపై ఇంత వ్యతిరేకత ఊహించలేదన్నారు. మనం పిలుపునిస్తే ఈ ప్రభుత్వానికి ప్రజలే సంవత్సరీకం పెట్టే పరిస్థితి ఉందన్నారు. అమ్మ విలువ, అన్నం విలువ లేనప్పుడే మనకు తెలుస్తుందన్నారు. అదే విధంగా ఇప్పుడు గ్రామ గ్రామాన కేసీఆర్ గురించే మాట్లాడుతున్నారు. హైదరాబాద్‌లో నాచారంలోని చెప్పుల దుకాణం, హుజుర్‌నగర్‌లో నాయీ బ్రహ్మణుడి షాప్‌ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం తొలగిస్తుంటే వాళ్లు కేసీఆర్ ఎక్కడ ఉన్నావంటూ గుర్తు చేసుకుంటున్నారన్నారు. ఎప్పుడు ఎలక్షన్ వస్తుందా కాంగ్రెస్ ను ఎప్పుడు పాతర పెడదామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. 2001 నుంచి ఇక్కడ జిల్లా పరిషత్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండానే ఎగిరిందని, మళ్లీ బీఆర్ఎస్ గెలుపు ఖాయమన్నారు. ప్రజల్లో కేసీఆర్ పట్ల ఎనలేని వాత్సల్యం, ప్రేమ ఉందన్నారు. దాన్ని ఎలా అనుకూలంగా మలుచుకోవాలన్నదే మనం చేయాల్సిన పనన్నారు. మనుషులుగా మనం కూడా తప్పులు, పొరపాట్లు చేసి ఉండవచ్చని వాటి నుంచి ఏం నేర్చుకున్నామన్నదే ముఖ్యన్నారు. ఆనాడు 'కేసీఆర్ సచ్చుడో తెలంగాణ తెచ్చుడో' అని కేసీఆర్ ఏ విధంగా తెలంగాణ తెచ్చారో గుర్తు చేసుకోవాలని సూచించారు. కేసీఆర్ స్ఫూర్తితో కాంగ్రెస్, బీజేపీకి వ్యతిరేకంగా మహా సంకల్ప దీక్ష చేయాల్సి ఉందన్నారు. తెలంగాణ తెచ్చిన దానికన్నా కేసీఆర్‌కు వచ్చే పెద్ద పేరు ఇంకేమీ లేదన్నారు. తెలంగాణ ఆడబిడ్డలు, తెలంగాణ రైతులు, నేతన్నలు, వృద్ధులు, తెలంగాణ ప్రజానీకానికి మేలు జరగాలంటే కేసీఆర్ కావాలన్నారు. విడిపోతే చెడిపోతాం అంటూ మొన్న మహారాష్ట్ర ఎన్నికల్లో ఒక నినాదం బాగా పాపులర్ అయ్యిందని మనం కూడా ఎన్నికలు వస్తే విడిపోకుండా జాగ్రత్త పడాలని కోరారు. లేకపోతే అన్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ మీద గులాబీ జెండాకు ఉన్న ప్రేమ ఢిల్లీ పార్టీలకు ఉండదని కేసీఆర్ మాత్రమే తెలంగాణ మట్టి మనిషి అవుతాడని కాంగ్రెస్, బీజేపీ నేతలు ఢిల్లీ మనుషులేనన్నారు. మన నాయకుడి పోరాటం, తెలంగాణ విద్యార్థుల బలిదానాన్ని దీక్షా దివస్ సందర్భంగా మరోసారి గుర్తు చేసుకోవాల్సి ఉ ందన్నారు. ఆనాడు తెలంగాణ ఇయ్యాక తప్పని పరిస్థితిని తీసుకొచ్చింది కేసీఆర్ అని, నవంబర్ 29, 2009 నాడు కేసీఆర్ అనే ఒక్క మనిషి, ఉక్కు సంకల్పంతో చేపట్టిన దీక్ష కారణంగానే తెలంగాణ సాధ్యమైందని స్పష్టం చేశారు. తెలంగాణ ఏర్పాట్కెన జూన్ 2వ తేదీ ఎంత ముఖ్యమో, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కీలక మలుపు అయిన దీక్షా దివస్ నవంబర్ 29 అంతే ముఖ్యమన్నారు. నవంబర్ 29 నుంచి డిసెంబర్ 9 వ తేదీ వరకు పదకొండు రోజులు జరిగిన దీక్ష కారణంగా అనివార్యంగా తెలంగాణ ఇవ్వాల్సి వచ్చిందన్నారు. ఏ రోజ్కెతే తెలంగాణ ప్రకటన వచ్చిందో అదే డిసెంబర్ 9వ తేదీని విజయ దివస్‌గా జరుపుకుందామన్నారు. కాగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు హెచ్చరికలు జారీ చేశారు. బీఆర్ఎస్ నాయకులను పార్టీ మారాలని చెబుతున్నారట అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు రాజ్యాంగ దినోత్సవమని, బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో ఆర్టికల్-3 ద్వారానే తెలంగాణ సాధ్యమైందన్నారు. అందుకే తెలంగాణ ప్రజలంతా ఆయనకు రుణపడి ఉంటారన్నారు. ఆయన చూపిన బాటలోనే బోధించు, పోరాడు, సమీకరించు అన్న విధానంలోనే కేసీఆర్ పోరాటం చేసి తెలంగాణ సాధించారని గుర్తు చేశారు.

# ఇజ్రాయెల్‌పై హెజ్బొల్లా బాంబుల దాడి

**గాజా నవంబర్ 26(నిఘా న్యూస్)** ఇజ్రాయెల్, హెజ్బొల్లా మధ్య యుద్ధం తారాస్థాయికి చేరింది. రాత్రి, పగలు అనే తేడా లేకుండా ఇజ్రాయెల్, గాజా మధ్య బాంబుల మోత మోగుతోంది. తాజాగా హెజ్బొల్లా మిలిటెంట్ సంస్థ ఇజ్రాయెల్‌పై రాకెట్స్ వర్షం కురిపించింది. ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 250 రాకెట్స్‌ను ఇజ్రాయెల్‌పైకి ఎక్కుపెట్టింది. హెజ్బొల్లా మిలిటెంట్ సంస్థ చరిత్రలో ఇదొక అతిపెద్ద దాడిగా ఆ సంస్థ ప్రకటించింది. ఇప్పటికే లెబనాన్ భూభాగంలోకి చొచ్చుకుపోయిన ఇజ్రాయెల్. అక్కడ వరుస దాడులతో హమాస్‌ను కోలుకోలేని దెబ్బ కొట్టింది. హమాస్ అనుబంధ సంస్థ అయిన హెజ్బొల్లాను కూడా అంతమొందించేందుకు ఇజ్రాయెల్ కంకణం కట్టుకున్నట్లు యుద్ధం చేస్తోంది. అందులో భాగంగానే హెజ్బొల్లా మిలిటెంట్స్‌కు గట్టి పట్టున్న దక్షిణ బేరూట్‌పై ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడిలో డజన్ల కొద్ది పౌరులు చనిపోయారు. భారీ అంతస్తుల భవనాలు నేలకూలాయి. శిథిలాల కింద చిక్కుకున్న వారి సంఖ్య ఎంతో కూడా కచ్చితంగా చెప్పలేని పరిస్థితి. హెజ్బొల్లాకు స్థావరాలు లేకుండా చేయడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ ఈ దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఇజ్రాయెల్ చేసిన ఈ దాడికి హెజ్బొల్లా ప్రతీకారంతో రగిలిపోయింది. ఇక సమయం వృథా చేసి లాభం లేదనే నిర్ణయానికొచ్చిన హెజ్బొల్లా మిలిటెంట్స్ ఈసారి గోడౌన్లోంచి రాకెట్స్ బయటికి తీశారు. ఒకదాని తరువాత మరొకటి అన్నట్లు ఏకకాలంలో ఇజ్రాయెల్‌లోని నాలుగు లక్ష్యాలను టార్గెట్ చేస్తూ 250 రాకెట్స్‌ను ప్రయోగించారు. దక్షిణ ఇజ్రాయెల్‌లోని ఆష్దాదా నేవల్ బేస్ లక్ష్యంగా హెజ్బొల్లా ఈ మిస్సైల్స్ దాడి జరిపింది. వెంటనే టెల్ అవివ్‌లోని మిలిటరీ స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుని అడ్వాన్స్‌డ్ రాకెట్స్ ప్రయోగించింది. అదే సమయంలో నగరానికి మరో వైపున ఉన్న గ్లిలాట్ ఆర్మీ ఇంటెలిజెన్స్ స్థావరంపై కూడా రాకెట్స్ గురిపెట్టింది. హెజ్బొల్లా వైపు నుండి 250 రాకెట్స్ దాడి జరిగినట్లుగా ఇజ్రాయెల్ డిఫెన్స్ వర్గాలు కూడా అంగీకరించాయి. హెజ్బొల్లా చేసిన మిస్సైల్స్ దాడుల్లో ఇదే అతిపెద్ద దాడిగా ఇజ్రాయెల్ రక్షణ శాఖ వర్గాలు పేర్కొన్నాయి. హెజ్బొల్లా ప్రయోగించిన రాకెట్స్‌లో కొన్నింటిని ఇజ్రాయెల్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ విజయవంతంగా తిప్పికొట్టింది. ఇంకొన్ని రాకెట్స్ సెంట్రల్ ఇజ్రాయెల్‌పై పడ్డాయి. ఈ రాకెట్స్ ఎటాక్‌లో కొన్ని ఇళ్లు ధ్వంసమైనట్లుగా అసోసియేటెడ్ ఫ్రాన్స్ ప్రెస్ వెల్లడిరచింది. ఇంకొన్ని రాకెట్స్ ఏకంగా ఇజ్రాయెల్‌కి అతి ముఖ్యమైన టెల్ అవీవ్ నగరం వరకు చేరుకున్నాయని ఆ వార్తా సంస్థ తెలిపింది. ఇక్కడ కూడా రాకెట్స్ దాడిలో కొన్ని భవనాలు శిథిలమైనట్లు తెలుస్తోంది. ఏడుగురు గాయపడినట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ వర్గాలు చెబుతున్నాయి. తాజా దాడులకంటే కొద్ది రోజుల ముందే హెజ్బొల్లా వైపు నుండి ఇజ్రాయెల్‌కు కాల్పుల విరమణకు ఒక ప్రతిపాదన వెళ్లింది. కానీ ఇజ్రాయెల్ అప్పుడు ఆ ప్రతిపాదనను ల్కెట్ తీసుకుంది. అయితే, ఇటీవలే నెదర్లాండ్స్‌లోని ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు అరెస్ట్ వారెంట్ జారీచేసింది. ఇజ్రాయెల్ మాజీ డిఫెన్స్ చీఫ్ గల్లంట్ యోవ్‌కు కూడా ఈ అరెస్ట్ వారెంట్ జారీ అయింది. యుద్ధం పేరుతో లెబనాన్ గడ్డపై బెంజమిన్ నెతన్యాహు, గల్లంట్ సాగించిన మారణకాండను ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు తప్పుపట్టింది. ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు చేసిన ఈ వ్యాఖ్యలతో ప్రపంచ దేశాల ముందు నెతన్యాహు ఒక దోషిలా నిలబడాల్సి వచ్చింది. హెజ్బొల్లా ప్రయోగించిన 250 రాకెట్స్ దాడి తరువాత తాజాగా ఇజ్రాయెల్ ప్రధాని కాల్పుల విరమణ ఒప్పందానికి సూత్ర ప్రాయంగా అంగీకరించినట్లు సీఎన్ఎన్ తెలిపింది. అయితే, ఈ కాల్పుల విరమణకు కొన్ని షరతులు విధించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఇప్పటికే ఇజ్రాయెల్ తమ ఆధీనంలోకి తీసుకున్న భూభాగాన్ని తిరిగి ఇచ్చేందుకు బెంజమిన్ నో చెప్పినట్లు తెలుస్తోంది.

## ధాన్యం కొనుగోళ్లు
# త్వరితగతిన పూర్తి చేయాలి

**హైదరాబాద్ నవంబర్ 26 (నిఘా న్యూస్)** రాష్ట్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలని, రైతులకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను, అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్లతో మాట్లాడారు. హైదరాబాద్ నుండి రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, అన్ని అంశాల్లో తెలంగాణ నంబర్ వన్ గా ఉంది. గతంలో ఎప్పుడు లేని విధంగా ధాన్యం కొనుగోలు, చెల్లింపులు సక్రమంగా జరుగుతున్నాయన్నారు. సన్న, దొడ్డు రకాలను వేరువేరుగా సేకరించాలని, ధాన్యం విక్రయించిన రైతుకు చెల్లింపులు వెంటనే పూర్తి చేయాలని, సన్న రకాలకు బోనస్ ఇవ్వాలని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సి.ఎం ఆదేశించారు. ఉమ్మడి జిల్లాలకు కేటాయించిన ఇన్చార్జి మంత్రులు, ఇన్చార్జి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, ధాన్యం కొనుగోళ్ల తీరును పర్యవేక్షించాలని అన్నారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన నివేదికను ప్రతిరోజు సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా, మిల్లులకు ధాన్యం కోసం లారీల ఇబ్బంది లేకుండా చూడాలి. సన్నరకం పండించిన రైతులకు బోనస్ గా 500 రూపాయలు ఇవ్వడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసే విధంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని, గిట్టుబాటుధర కంటే మార్కెట్ ధర తక్కువగా ఉన్న ప్రతి సందర్భంలో ఈ ప్రజా ప్రభుత్వం అన్ని పంటలను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసేలా భరోసా కల్పించాలని స్పష్టం చేశారు. 'రాష్ట్రంలో 66లక్షల ఎకరాల్లో ధాన్యం పండించారు. ఇంకా 20 లక్షల ఎకరాల్లో పంట కోయాల్సి ఉంది. సరిహద్దు జిల్లాల్లో నుంచి బోనస్ కోసం ధాన్యం రాష్ట్రంలోకి వస్తుంది. ఆ ధాన్యం పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి' అని హెచ్చరించారు. .ఈనెల 30వ తేదీన మహబూబ్ నగర్ లో రైతు పండగను జరుపబోతున్నాం. దానిని పురస్కరించుకొని 28, 29, 30 తేదీల్లో మహబూబ్ నగర్ లో వ్యవసాయ అనుబంధ రంగాల ఎగ్జిబిషన్ ఏర్పాటు, వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులు, యాంత్రీకరణ, ఆదర్శ రైతులతో రైతు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈనెల 30న జరిగే రైతు పండుగను కలెక్టర్లు అందరు సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. అక్రమాలకు పాల్పడే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై రైతులకు అందిస్తున్న సౌకర్యాల గురించి ప్రజలకు చేరే విధంగా విస్తృత ప్రచారం చేయాలన్నారు.

## డిసెంబర్ 4న పెద్దపల్లిలో
# విజయోత్సవ సభ

**హైదరాబాద్ నవంబర్ 26 (నిఘా న్యూస్)** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న సందర్భంగా డిసెంబర్ 4న పెద్దపల్లిలో నిరుద్యోగ యువతతో విజయోత్సవ సభ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సభకు సీఎం రేవంత్ రెడ్డి హాజరై గ్రూప్ 4 తో పాటు వివిధ పరీక్షల్లో రిక్రూట్కెన 9 వేల మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పాట్కె ఏడాది గడుస్తుండటంతో పెద్దపల్లిలో నిరుద్యోగ యువతతో విజయోత్సవ సభ నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. అందుకు పెద్దపల్లి జిల్లా అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లాలో పర్యటిస్తారు. ఆ రోజు నిరుద్యోగ యువతితో భారీ బహిరంగ సభ నిర్వహించి ఇటీవల వివిధ పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబర్చి ఉద్యోగాలకు ఎంపికైన 9 వేల మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్నారు. అందుకు భారీ బహిరంగ సభకు అనువైన స్థలాన్ని అధికారులు పరిశీలించారు. పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష జిల్లా అధికారులతో కలిసి పెద్దకల్వల లోని సమీకృత జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలాన్ని, పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని పరిశీలించారు. సభా స్థలాన్ని పరిశీలించి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవం వేడుకలను డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 9 వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పండగ వాతావరణంలో జరపాలని ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. అందులో భాగంగా డిసెంబర్ 4న పెద్దపెల్లి జిల్లాలో నిరుద్యోగ యువతతో విజయోత్సవ సభ జరుపుతుందని తెలిపారు. నిరుద్యోగ విజయోత్సవ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై గ్రూప్ 4, ఇతర వివిధ పోటీ పరీక్షలకు ఎంపికైన 9 వేల మది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సీఎం టూర్ ప్రజా పాలన విజయోత్సవ సభ సందర్భంగా ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ పెద్దకల్వలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యం తరలింపు వెంటనే జరిగేలా చూడాలని ఆదేశించారు. నాణ్యమైన ధాన్యాన్ని త్వరగా కాంటా వేసి కొనుగోలు చేయాలని సూచించారు. ధాన్యం డబ్బులు రైతులకు సకాలంలో చెల్లించేలా వివరాలను ఓపిఎంఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## టీవీ కాలనీలో.. పవర్ బోర్ ప్రారంభించిన కార్పొరేటర్



**ఉప్పల్, నవంబర్ 26 (నిఘా న్యూస్):** ఉప్పల్ డివిజన్ లోని టీవీ కాలనీ పార్క్ లో అందుబాటులోకి పవర్ బోరు తేవడం జరిగింది. కాలనీ వాసుల కోసం పవర్ బోరును రజిత రెడ్డి మంజూరు చేయించారు. మంగళవారం పవర్ బోరును కార్పొరేటర్ కాలనీ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సత్తి రెడ్డి సీతారాం భవాని రఘువీర్ సూర్యనారాయణ బ్రహ్మంగారు లతానియా ప్రసాదు దాస్, అనిల్ వంశీ, కనకాచారి శివరాజ్, శంకర్రావు, మధు, పాంచాలి, సంతోష్, ప్రభాకర్ ,లక్ష్మీ రాధారెడ్డి,సరళ, రాధా,ఇందుమతి,కవిత,అనురాధ,దేవి,పోలిశెట్టి సుధాకర్ సందీప్, సాయిలు, భాస్కర్, రాంచందర్, గణేష్ చారి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు

## న్యూ హేమ నగర్ లో రాజ్యాంగ దినోత్సవం

### అతిథులుగా పాల్గొన్న కార్పొరేటర్లు బొమ్మకు సుగుణ బాలయ్య, దొంతర బోయిన మహేశ్వరి




**బోడుప్పల్, నవంబర్ 26 (నిఘా న్యూస్):** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం బోడుప్పల్ న్యూ హేమా నగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీ కమ్యూనిటీ హాల్లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బోడుప్పల్ పదవ డివిజన్ కార్పొరేటర్ బొమ్మకు సుగుణ బాలయ్య, స్థానిక 22వ వార్డు కార్పొరేటర్ దొంతర బోయిన మహేశ్వరి కృపా సాగర్ లు హాజరై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతకు సంబంధించిన ఫ్లెక్సీలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో న్యూ హేమ నగర్ కాలనీ అధ్యక్షులు కట్కం రాజేష్, ప్రధాన కార్యదర్శి జి సుధాకర్ రెడ్డి, వీరన్న చారి, శ్రీధర్ రెడ్డి,మోహన్ రావు, చంద్రమౌళి, డాక్టర్ రాజు, విజేందర్ రెడ్డి కనక లక్ష్మి,మల్లేష్, వార్డు అధికారి కుమార్ కాలనీ వాసులు పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘనంగా నివాళు లర్పించారు.

## సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**నిజాంపేట్, నవంబర్ 26 (నిఘా న్యూస్):** నిజాంపేటలో సిసి రోడ్డు ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 లక్షల నిధులతో సిసి రోడ్ మంజూరు చేయడం జరిగింది. అలాగే ప్రతి గల్లీలో కూడా సిసి రోడ్లు మంజూరు చేయిస్తానంటూ నిజాంపేట్ అభివృద్ధి నా బాధ్యతగా స్వీకరిస్తాను అన్నారు. అలాగే నియోజకవర్గంలో ప్రతి మారు మూల గ్రామానికి రోడ్లు మంజూరు చేయిస్తా అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల శేఖర్ రెడ్డి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ కుమార్ శెట్కార్ అధ్యక్షులు తాహెర్ మాజీ ఎంపీపీ రమేష్ చౌహాన్ వినోద్ పాటిల్ నిజాంపేట్ మండల్ తహసిల్దార్ నాగజ్యోతి ఆర్ ఐ జాన్సన్ పంచాయతీ సెక్రెటరీ లక్ష్మణ్ వైస్ చైర్మన్ రవి మాజీ ఎంపిటిసి లింగారెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాధాకృష్ణ చరణ్ మాజీ ఉపసర్పంచ్ ఇస్మాయిల్ జలా శంకర్ గోబుల సంగమేష్ తమ్మల హరీష్ నారాయణరెడ్డి పందుగు కిష్టయ్య జలా దుర్గయ్య పాషా తదితరులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వర స్వామికి కెఎల్ఆర్ పూజలు



**పహాడీషరీఫ్, నవంబర్ 26 (నిఘా న్యూస్):** అమీర్ పేటలో శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి 16వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. దేవాధి దేవుడికి ప్రత్యేక పూజలు చేసి, మహేశ్వరం నియోజకవర్గ ప్రజలతో పాటు తెలుగు ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. అనంతరం అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడు



**పెబ్బేరు, నవంబర్ 26 (నిఘా న్యూస్):** తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడు అన్నారు. మంగళవారం ఆయన టిడిపి నాయకులతో కలిసి పెబ్బేరు ప్రెస్ క్లబ్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని, రాష్ట్రంలోని యువత, విద్యావంతులను టీడీపీ ప్రోత్సహిస్తుందని చెప్పారు. టీడీపీ బడుగు, బలహీన వర్గాల పార్టీ అని, బీసీలకు రాజకీయంగా ఇతరత్రా అన్ని రంగాల్లో అవకాశాలను కల్పించిన ఏకైన పార్టీ తెలుగుదేశమే అన్నారు. బీసీలను కిందిస్థాయి నుంచి చట్టసభలకు పంపిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కిందన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు తీసుకొని తద్వారా పార్టీని బలోపేతం చేయాలని అన్నారు. పెబ్బేరు మండలంలో స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వాన్ని స్వీకరిస్తున్నారని అన్నారు. టీడీపీ సభ్యత్వ నమోదు తీసుకున్న వారు ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే రూ.5లక్షల బీమా అందిస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనడమే కాకుండా బంధుమిత్రులకు సమాచారం అందించి వారికి సహాయపడగలరని కోరారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు కలిసి విజయం సాధించాలని కోరారు. నిర్మాణాత్మక ప్రతిపక్షంగా పనిచేయాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వాకిటి బాలరాజు,సుబ్బయ్య గుప్తా,అలీమ్, రాజుశెట్టి, శ్రీహరి, తిరుమలేష్,అఖిల్ చారి తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన చారిత్రాత్మక విజయం

### కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు



**పెబ్బేరు, నవంబర్ 26 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో కుల గణన అడ్డుకోవాలని కొందరు ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు మలిదిశ ఉద్యమకారులు మండ్ల దేవన్న నాయుడు పేర్కొన్నారు. కొందరు దోపిడీ దారులు కులగణనపై అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎందరు ఎన్ని కుట్రలు చేసినా కుల గణనను విజయవంతం అయితదన్నారు. కుల గణన ఇంటింటి సర్వే భాగంలో వనపర్తి పట్టణ ఒకటవ వార్డ్ రాయిగడ్డలో రాయిగడ్డ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కుమార్ నివాసం నందు కుల గణన నమోదు చేస్తు వారు అభిప్రాయాన్ని ఈ కుల గణన ద్వారా బీసీలకు నాయం జరుగుతుందని చెప్పారు. ఇంటింటి సర్వే సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ఎప్పుడు గడిల మధ్య ఉండి పాలన చేసిందని విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుందని ఉద్ఘాటించారు. విద్య, వైద్యం మీద ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మిస్తుందని తెలిపారు. నవంబర్ 6న మొదలైంది. నవంబర్ 30 నాటికి ముగియ నుంది కనుక అందరూ కుల గణనలో భాగస్వాములై ఎన్యుమరే టర్ కు సహకరించాలని కోరారు. అదేవిధంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మిగిలిన వాళ్ళు త్వరగా సర్వేలో తమ పేర్లు పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.

# ఆముదాల వలసలో రాజ్యాంగ దినోత్సవం



**శ్రీకాకుళం, నవంబరు 26 (నిఘా న్యూస్):** ఆముదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల కళా ప్రాంగణంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరిగింది. ముందుగా డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్ చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపల్ బి శ్యాంసుందర్ పుష్పమాలంకరణ చేశారు. అనంతరం జాతీయ సేవా పథకం అధికారి, రోటరీ క్లబ్ కార్యదర్శి జలుమూరు రవిబాబు భారత రాజ్యాంగ ప్రవేశికను చదివి వినిపించారు. ప్రిన్సిపల్ శ్యాంసుందర్ ప్రసంగిస్తూ ప్రపంచ దేశాల్లో భారత రాజ్యాంగం అతిపెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగం అని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన రాజ్యాంగ సూచికలను అందరూ గౌరవించి ముందుకు సాగాలని సెలవిచ్చారు. ఈ కార్యక్రమానికి రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక కన్వీనర్ బి.మోహన్ రావు ప్రసంగిస్తూ రాజ్యాంగం అంటే దేశానికి, ప్రజలకు, ప్రభుత్వానికి కరదీపిక వంటిదని,ఆ దీపపు స్తంభపు వెలుగుల్లో సర్వ సత్తాక, సార్వభౌమాధికార దేశంగా ప్రగతి వైపు భారత పౌరులు అందరూ అడుగులు వేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు తిరుపతిరావు, మౌళి, శరత్ అధ్యాపకులు ప్రసంగించారు. అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. తదనంతరం జాతీయ సేవా పథకం అధికారి జలుమూరు రవిబాబు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం కళాశాల ముందున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పుష్పమాలంకరణ చేశారు. విద్యార్థులు జై భీమ్ అంటూ నినాదాలు చేశారు.

# మనువాధుల చెర నుండి రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి

### డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్



**హసన్‌పర్తి, నవంబర్ 26 (నిఘా న్యూస్):** ప్రపంచ దేశాలలో కెళ్ళ మన భారత దేశంలో కులవ్యవస్థ తాండవీస్తూ భూసలుకోడుతుందని, భారత రాజ్యాంగం అమలు ద్వారానే దళితుల విముక్తి జరుగుతుందని, మనువాధుల చెర నుండి భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబేద్కర్ వాధులకు పిలుపునిచ్చారు. మంగళవారం దేవన్నపేట గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి 75 ఏళ్ల భారత రాజ్యాంగ దినోత్సవం అమలైన సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కోట్లాది మంది అణగారిన వర్గాలను బానిసత్వం, దోపిడీ, పీడన, అవిద్య నుండి భారత రాజ్యాంగం విముక్తి కల్పించిందన్నారు. భారత రాజ్యాంగం పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపోందించుకుని కుల రహిత సమాజం కోసం ఉద్యమించా లన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు సందెల రవిందర్, శ్రీపతి సారయ్య, బాషా నాయక్, బ్రహ్మం, చుంచు వెంకటస్వామి, అలువాల మల్లయ్య, శ్రీపతి చేరాలు, ఇసంపల్లి కిరణ్, యాదగిరి, చుంచు రాజు నందు, సంతూ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలకు భారత రాజ్యాంగం దిక్సూచి




### హెూమియోపతి మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్ డాక్టర్.ఎన్.లింగరాజు

**ఉప్పల్, నవంబర్ 26 (నిఘా న్యూస్):** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని రామంతాపూర్ జె ఎస్ పి ఎస్ ప్రభుత్వ హెూమియోపతి మెడికల్ కాలేజ్, ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం ఉప్పల్ రింగ్ రోడ్డు లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి హెూమియోపతి మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్, సిబ్బంది, డాక్టర్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగం ఆమోదింపబడి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారత రాజ్యాంగం వర్ధిల్లాలి, అంబేద్కర్ బాబాసాహెబ్ జిందాబాద్, ప్రపంచ దేశాలకు భారతదేశం దిక్సూచి అంటూ అంటూ నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా రామంతపూర్ జె ఎస్ పి ఎస్ ప్రభుత్వ హెూమియోపతి మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్. డాక్టర్. ఎన్.లింగరాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకున్న రోజును గుర్తు చేసుకుంటూ నిర్వహించుకునే 'రాజ్యాంగ దినోత్సవం' సందర్భంగా ప్రజలకు నా శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో మనం రూపొందించుకున్న భారత రాజ్యాంగం, ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలకే దిక్సూచి అనడంలో సందేహం లేదు. భారతదేశంలో ఎన్నో మతాలు, కులాలు, జాతులు కలిసి మనుగడ సాగిస్తున్నాయంటే అది మన రాజ్యాంగం గొప్పతనమే. అంతటి మహత్తరమైన రాజ్యాంగాన్ని మనకు అందించిన డాక్టర్ అంబేద్కర్ మనకు చిరస్మరణీయుడిని కొనియాడారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆ మహనీయుడికి నా ఘన నివాళి అర్పిస్తున్నాను. రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటూ ముందుకు సాగాల్సిన రోజు ఆసన్నమైందన్నారు.అలాగే హెూమియోపతి మెడికల్ కాలేజ్ ఆవరణలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఈ కృష్ణమూర్తి, డాక్టర్ డి పార్థసారథి, ఎన్ఎస్–ఎస్ ఇన్చార్జి డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ సంగీత, వైద్య విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## మానవాళికి.. స్వేచ్ఛతో పాటు బాధ్యతలు కల్పించిన రాజ్యాంగం

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్




**శ్రీకాకుళం, నవంబరు 26 (నిఘా న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంభేత్కర్ కు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఘనంగా నివాళులు అర్పించారు. 75వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లా కలక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో డాక్టర్ బి.ఆర్.అంబేత్కర్ చిత్ర పటానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజ్యాంగ ఉండడం వలన అందరం స్వేచ్ఛా జీవితాన్ని గడుపుతున్నామన్నారు. రాజ్యాంగం తయారు చేయడానికి వివిధ దేశాల రాజ్యాంగాన్ని పరిశీలించి భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తయారు చేయడమైనదన్నారు. భారత రాజ్యాంగ పీఠికను జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు చదివి అందరితో ప్రతిజ్ఞ చేయించారు. నివాళులు అర్పించిన వారిలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్,జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, ఉప కలెక్టర్లు అప్పారావు, పద్మావతి, జిల్లా పౌర సరఫరాల అధికారి సూర్య ప్రకాశరావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ బి.కరుణ శ్రీ ఉన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఆయా విభాగాల పర్యవేక్షులు సూర్యనారాయణ, రాజేశ్వరరావు, శ్రీనివాసరావు, చక్రవర్తి, ఎటిఓలు తవిటన్న, పి.గోగరాజు,డిటీలు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో రాజ్యాంగ దినోత్సవం

### వరకట్న వ్యతిరేక దినోత్సవంపై అవగాహన కల్పించిన న్యాయ మూర్తులు





**శ్రీకాళహస్తి, నవంబర్ 26 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి పట్టణంలోని కోర్టు ఆవరణలో 12వ అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్, సీనియర్ సివిల్ జడ్జ బేబీ రాణి ఆధ్వర్యంలో న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటిగా రాజ్యాంగ ప్రవేశికపై ప్రమాణం చేశారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవం, వరకట్న వ్యతిరేక దినోత్సవంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు. న్యాయమూర్తి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 26 ఇండియా రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటుంది. దీన్నే సంవిధాన్ దివస్ అని కూడా అంటారు. ఇదే రోజు జాతీయ చట్ట దినోత్సవం నేషనల్ లార్డ్ డే కూడా జరుపుకుంటారు. 1949 నవంబర్ 26న భారతదేశం రాజ్యాంగాన్ని దత్తత చేసుకుంది. అంటే భారత రాజ్యాంగ అసెంబ్లీ రాజ్యాంగాన్ని స్వీకరించింది. వరకట్నాన్ని నిషేధించి చాలా సంవత్సరాలు అయింది.

## నమ్మినోళ్లనే మోసం చేసిన కేసీఆర్

### కాంగ్రెస్ లో చేరిన కందుకూరు బీఆర్ఎస్ నేతలు



**పహాడీషరీఫ్, నవంబర్ 26 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ హయాంలో తెలంగాణ ఉద్యమ కారులకు పూర్తి న్యాయం చేస్తామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నుంచి పలువురు ఉద్యమకారులు హస్తం గూటికి చేరారు. వారికి మూడు రంగుల కండువాలు కప్పి పార్టీలోకి కిచ్చెన్న ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ యావత్ తెలంగాణ సమాజాన్ని నమ్మించి మోసం చేసిన ఘనుడు మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. ఉద్యమకారులు, కవులు, కళాకారులు, విద్యార్థులు, మేథావులను సైతం నట్టేట ముంచి గద్దెనెక్కి తెలంగాణ ఆశయాలను తుంగలో తొక్కారని లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణానాయక్, మహేశ్వరం నియోజవర్గం మైనారిటీ అధ్యక్షుడు నర్సింహాచారి, మైనారిటీ చైర్మన్ యూసఫ్ ఖాద్రి సహా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన రమేష్ చారి, గుడ్లపల్లి రాములు, పద్మ, అమృత, పి.నర్సింహా, బాషాగౌడ్, గడిగ రవి, జంగయ్య సహా పలువురు పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీకి అలిగే జీవన్ రాజీనామా



**నారాయణఖేడ్, నవంబర్ 26 (నిఘా న్యూస్):** నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలో వ్యక్తిగత కారణాల దృష్ట్యా ధర్మ సమాజ్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు అలిగే జీవన్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ సాధన కోసం వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందా కృష్ణ మాదిగ నాయకత్వం లో వర్గీకరణ సాధన కోసం పోరాటం కొనసాగిస్తానని, మాదిగ, మాదిగ ఉపకులాలకు సామాజిక న్యాయం కోసం ఎమ్మార్పీఎస్ లో చేరుతున్నట్లు అలిగే జీవన్ ఒక ప్రకటనలో తెలిపారు.

## బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నిజాంపేట, నవంబర్ 26 (నిఘా న్యూస్):** నిజాంపేట్ మండల పరిధిలోని పొడ్చట్ పల్లి గ్రామంలో బీటీ రోడ్డు నుండి పోడ్చాట్ పల్లి గ్రామం వరకు కోటి 70లక్షలతో బీటీ రోడ్డుకు శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా హాజరైన ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కూడా రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని ప్రభుత్వం ఇచ్చిన ప్రతి ఒక్క పథకాన్ని ప్రతి ఒక్క పేదవాడికి అందే విధంగా చూస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు పట్లోళ్ల చంద్ర శేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి రాకేష్ కుమార్ షేట్కర్ రాష్ట యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తహెర్, మండల అధ్యక్షులు,వినోద్ పాటిల్ జహీరాబాద్ పార్లమెంట్ మాజీ ఉపద్యక్షులు,రమేష్ చౌహాన్,పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ,కిషన్ నాయక్, శంకర్ గౌడ్ మండల అధ్యక్షులు,లింగా రెడ్డి మాజీ ఎంపీటీసీ, రాధాకిషన్ దాస్తయ్య, ప్రభుత్వ అధికారులు, పోడ్చాట్ పల్లి, నిజాంపేట్ గ్రామాలకు చెందిన ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ న్యాయ దినోత్సవంగా రాజ్యాంగ వేడుకలు



**వలిగొండ, నవంబర్ 26 (నిఘా న్యూస్):** వలిగొండ పట్టణంలోని గాయత్రి హైస్కూల్ లో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అనురాధ మాట్లాడుతూ భారతదేశంలో జాతీయ న్యాయ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నవంబర్ 26 న జరుపుకుంటారు. 1979లో నాటి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రతి సంవత్సరం నవంబర్ 26 న నేషనల్ లా డే నిర్వహించాలని ప్రకటించారు . 1949లో భారత రాజ్యాంగ కమిటి రాజ్యాంగ ముసాయిదాను చేపట్టింది. కమిటీ సభ్యులు 1949 నవంబరు 26 వ తేదీన తొలి ముసాయిదా ప్రతులపై సంతకాలు చేశారు జనవరి 26 వ తేదీ నుంచి అమల్లోకి వచ్చింది. రాజ్యాంగ మౌలిక లక్ష్యం సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందరికీ అందించడం, రాజ్యాంగ ముసాయిదా ప్రతుల తొలి సంతకాల రోజైన నవంబరు 26 తేదిని జాతీయ న్యాయ దినోత్సవంగా జరుపుకుంటాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ మురళీధర్ రెడ్డి, కొంతము భిక్షపతి, పాలకుర్ల వెంకటేశం, బిమిడి కవిత ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వసతి గృహాలను తనిఖీ చేసిన జడ్పీ సీఈఓ ఎల్లయ్య



**తూప్రాన్, నవంబర్ 26 (నిఘా న్యూస్):** తూప్రాన్ మండలంలోని టీజీ డబ్ల్యూ ఎస్ హెచ్ బాలికల వసతి గృహ పాఠశాల, టీఎస్ బాలుర వసతి గృహ పాఠశాలలను మండలం ప్రత్యేక అధికారి జిల్లా పరిషత్ సీఈఓ. ఎల్లయ్య ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా అక్కడి వంటశాలను పరిశీలన చేశారు అనంతరం విద్యార్థులకు పౌష్టికాహారం సరియైన సమయానికి అందిస్తున్నారా లేదా అని క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు, మరుగు దొడ్లు మూత్రశాలలు శుభ్రంగా ఉండే విదంగా తగు జాగ్రత్తలు చూసుకోవాలని ప్రిన్సిపాల్ సూచనప్రాయంగా తెలిపారు. వారు విద్యార్థుల ఉద్దేశించి నేటి బాలలే రేపటి పౌరులని తెలిపారు. ఈ తనిఖీలో మండల ఎంపీడీఓ శేషాద్రి, ఎంఈఓ, తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్ఎంఆర్ ఫౌండేషన్ చే అన్న, వస్త్రదానం



**శ్రీకాళహస్తి, నవంబర్ 26 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి పట్టణంలో ఎస్ ఎం ఆర్ ఫౌండేషన్ వ్యస్థాపకులు, రైతు సేవా సమితి అధ్యక్షుడు, విశ్రాంత ఉపాధ్యాయులు ఎస్.మోహన్ రావు ధర్మపత్ని కడప సుబ్బమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చెంచులక్ష్మి కాలనీ వద్ద గల విశ్రాంతి ఉపాధ్యాయురాలు సుబ్బమ్మ సమాధి దగ్గర 10 వర్థంతి సదర్భంగా పెదలకు వస్త్ర, అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పి.వి.ఆర్ గ్రూపు మేనేజింగ్ డైరెక్టర్ ప్రతాప్ రావు వి.పవార్, ఎస్ ఎం ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎస్. మోహనరావు, పూల కృష్ణమూర్తి, పడోల్కర్ సత్యనారాయణ, స్కిట్ రవికుమార్,మాజీ కౌన్సిలర్ మహబూబ్ బాషా,సుధాకర్, హెచ్.బాబు, కూలీ రవి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయ తైక్వాండో పోటీలకి ఎంపికైన సాక్షిత్



**శ్రీకాకుళం, నవంబరు 26 (నిఘా న్యూస్):** హర్యానా రాష్ట్రంలోని పంచ్ కులా వేదికగా ఈ నెల 29 నుంచి డిసెంబర్ 1వ తేది వరకూ జరుగనున్న 38వ జాతీయ సబ్ జూనియర్ కూర్గీ,13వ జాతీయ సబ్ జూనియర్ పూమ్ సే తైక్వాండో చాంపియన్ షిప్ పోటీలకి శ్రీకాకుళం నగరానికి చెందిన జామి సాక్షిత్ ఎంపిక కావడం పట్ల జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అభినందించారు. ఇటీవల ప్రకాశం జిల్లా కందుకూరులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో సాక్షిత్ సత్తా చాటి గోల్డ్ మెడల్ ను సాధించాడు. అండర్ 50 కే.జీల వెయిట్ లో కూర్గీ విభాగంలో జాతీయ స్థాయి పోటీలకి ఎంపికయ్యాడు. ఈ పోటీలలో పాల్గొనేందుకు బయలుదేరే ముందు శ్రీకాకుళం జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ను కలిసిన సందర్భంగా ఆయన సాక్షిత్ ను అభినందించారు. జాతీయ స్థాయి పోటీలో కూడా రాణించి జిల్లాకి పేరు ప్రతిష్టలను తీసుకురావాలని ఆకాంక్షించారు.చిన్న తనంలోనే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే స్థాయికి సాక్షిత్ ఎదగడం పట్ల అభినందించారు. భవిష్యత్ లో కూడా మరిన్ని పోటీలలో పాల్గొని తల్లితండ్రులకి, కోచ్ లకి, జిల్లాకి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జాతీయ స్థాయి పోటీలకి ఎంపికైన సాక్షిత్ ను ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు తైక్వాండో శ్రీను, శ్రీకాకుళం జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రతినిధులు నౌపడ విజయ్ కుమార్,వైశ్యరాజు మోహన్, గిడుతూరి వెంకటేశ్వరరావు, ఎం.సుధీర్ వర్మ, బలభద్రుని రాజా, డా.కంఠ వేణు, గురుగుబెల్లి ప్రసాద్, బెవర జ్యోతి ప్రసాద్, వాండ్రింగి శ్రీనివాసరావు తదితరులు అభినందించారు. 38వ జాతీయ సబ్ జూనియర్ కూర్గీ,13వ జాతీయ సబ్ జూనియర్ పూమ్ సే తైక్వాండో చాంపియన్ షిప్ పోటీలకి నేషనల్ రిఫరీగా శ్రీకాకుళంకి చెందిన తైక్వాండో కోచ్ మజ్జి గౌతమ్ నియమితులయ్యారు. ఈ మేరకు తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సెక్రెటరీ జనరల్ ఆర్.డి.మంగేశ్వర్ నియామక ఉత్తర్వులు జారీ చేసారు. నేషనల్ రిఫరీగా నియమితులైన మజ్జి గౌతమ్ ను శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అభినందించారు. భవిష్యత్ లో కూడా మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాలని జిల్లాకి చెందిన క్రీడాకారులు రాణించేలా శిక్షణలను అందించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గౌతమ్ కి సూచించారు.

# మాలల సింహగర్జన కు.. ప్రతి గ్రామం నుండి తరలి రావాలి

### మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్



**వలిగొండ, నవంబర్ 26 (నిఘా న్యూస్):** హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్లో డిసెంబర్ 1న జరగబోయే మాలల సింహగర్జనకు మండలంలోని అన్ని గ్రామాల నుండి మాలలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్ మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. మాలలు అంటే మంచికి, వీరత్వానికి, మేద సంపత్తికి ప్రతీక అని అలాంటి మాలల మహోన్నతమైన చరిత్రకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదుర్కోవాలని అన్నారు. మాలలకు దక్కాల్సిన రిజర్వేషన్ల ఫలాలు దక్కకుండా చేసి అణచివేయాలని చూస్తున్నారని, ఇది మాలల అస్తిత్వానికి, ఉనికికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. మహర్ వీరుల పోరాటస్ఫూర్తితో డిసెంబర్ 1న పరేడ్ గ్రౌండ్ లో జరగనున్న మాలల సింహగర్జన కార్యక్రమానికి మాల కుటుంబ సభ్యులు నేను సైతం అంటూ పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిన బాధ్యత మాలల అందరి పై ఉందన్నారు. కావున ఈ సభకు అందరూ తరలివచ్చి రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి మాలల ఐక్యతను, ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాలని కోరారు.

# ఉప ఎన్నికల్లో ప్రియాంకగాంధీ..

### జార?ండ్ లో కూటమి విజయంపై హర్షం



**అంబర్ పేట, నవంబర్ 26 (నిఘా న్యూస్):** కేరళ రాష్ట్రంలోని వయనాడ్ లోక్ సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకగాంధీ, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి ఘన విజయం సాధించడం పట్ల టిపిసిసి కార్యదర్శి అజయ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నేత రామ్మోహన్ లు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం వారు మీడియాతో మాట్లాడుతూ మొదటి సారి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన ప్రియాంక గాంధీ భారీ మెజరిటీతో ఘన విజయం సాధించి రికార్డును బద్దలు కొట్టారని వారు పేర్కొన్నారు. వయనాడ్ ప్రజలు గాంధీ కుటుంబం పట్ల, నెహ్రూ వారసత్వం పట్ల ఎంత విధేయత చూపుతున్నారో ఈ విజయంతో మరో మారు తేటతెల్లమైందన్నారు. విద్యా వంతులైన కేరళ ప్రజలు కాంగ్రెస్ కు అండగా ఉండటం వారిపట్ల గౌరవాన్ని, నమ్మకాన్ని సూచిస్తుందన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కు గాంధీ కుటుంబంతోనే సాధ్యం అని కేరళ ప్రజలు విశ్వసిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ప్రియాంకా గాంధీకి భారీ మెజారిటీ ఇచ్చి గెలిపించిన వయనాడ్ ప్రజలకు, కాంగ్రెస్ కూటమికి విజయం చేకూర్చిన జార?ండ్ ప్రజలకు వారు ధన్యవాదాలు తెలిపారు.

# రాజ్యాంగంపై యువత అవగాహన కలిగి ఉండాలి

### ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం



**ప్రొద్దుటూరు, నవంబర్ 26 (నిఘా న్యూస్):** యువత రాజ్యాంగ అవగాహన చేసుకోవాలని ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం సూచించారు. మంగళవారం భారత రాజ్యాంగ అమల్లోకి వచ్చి నేటికి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎంపీజే పట్టణంలోని ఉర్దూ జూనియర్ కాలేజీలో రాజ్యాంగం వెలుగులో భారత పౌరుల ప్రాథమిక హక్కుల గురించి విద్యార్థి, విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం, జమా అతే ఇస్లామీ హింద్ రాష్ట్ర సలహా మండలి సభ్యుడు మొహిద్దిన్ పాల్గొని, రాజ్యాంగ పీఠిక పఠిస్తూ రాజ్యాంగం గురించి తెలుపుతూ మనిషి దేశంలో జీవించడానికి కావలసిన ప్రాథమిక హక్కులు, సమానత్వం, స్వేచ్ఛ, దోపిడీకి వ్యతిరేకంగా, మత స్వేచ్ఛ, సాంస్కృతిక మరియు విద్య, తెలిపారు. పరిష్కారాల హక్కుల గురించి, ఆర్టికల్,14, నుండి18 వరకు కుల, మత,వర్గ, వర్ణ,లింగ, పుట్టిన ప్రదేశాలకు ఆధారంగా ఎలాంటి వివక్ష చూపరాదని, ఆర్టికల్ 19 నుండి 22 వరకు దేశంలో ఎవరైనా భారత పౌరుడు మాట్లాడే హక్కును కలిగి ఉంటాడని, ఆర్టికల్ 25,నుండి 28 ప్రకారం మత స్వాతంత్ర హక్కును కలిగి ఉంటాడని, ప్రతి వ్యక్తి తనకు నచ్చిన మతాన్ని స్వీకరించవచ్చని, మతపరంగా ధార్మిక సంస్థలను స్థాపించకోవచ్చని, మతపరంగా ఏ వ్యక్తి పై పన్నులు విధించరాదని, ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే సంస్థలు మత ప్రచారం బోధించరాదని వివరించారు. కావున యువత రాజ్యాంగ అవగాహన చేసుకున్నప్పుడే దేశంలో అందరూ స్వేచ్ఛ శాంతియుతంగా బ్రతుకగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ ఏవి రమణారెడ్డి, లెక్చరర్ ఖాజా, అనంతరం రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే జిల్లా అధ్యక్షుడు జాకీర్ ఉమ్రి, పట్టణ అధ్యక్షుడు హుస్సేన్ బాష, ఉపాధ్యక్షుడు నజీర్ అహ్మద్, కార్యదర్శి మహమ్మద్ రఫీ, మీడియా కార్యదర్శి అస్లాం, కోశాధికారి ఇస్మాయిల్, ముక్తార్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ భవనానికి నిధులు మంజూరు చేయండి



**రామడుగు, నవంబర్ 26 (నిఘా న్యూస్):** కరీంనగర్ జిల్లా రామడుగు మండల కేంద్రంలోని ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ పూర్తి పనులు చేయడానికి ఎమ్మెల్సీ కోటా నుండి నిధులను మంజూరు చేయాలని కోరుతూ కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మంగళవారం శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ను రామడుగు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు జిట్టవేణి రాజు ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం ఉన్న ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ అసంపూర్తిగా ఉన్నందున మిగులు పనులకు సుమారు పది లక్షల రూపాయలు ఖర్చు అవుతున్నదని ఎమ్మెల్సీ కోట నుండి నిధులు అందించి పూర్తి చేయించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రామడుగు మండల అధ్యక్షులు బొమ్మరవేని తిరుపతి ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గుర్రాల మల్లేశం ముదిరాజ్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కరీంనగర్ జిల్లా డైరెక్టర్ బాసవేణి శ్రీనివాస్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ యువత విభాగం రాష్ట్ర అధ్యక్షులు పండుగ బాలు ముదిరాజ్, చీకట్ల రాజశేఖర్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.



నారాయణపేట జిల్లా ఊట్కూరు మండల కేంద్రంలోని నారాయణపేట నుంచి మక్తల్ కు పెళ్లి రోడ్డు తిప్రాసపాలి గ్రామ సమీపంలో ఉన్న పత్తి మిల్ దగ్గర భారీ ఎత్తున పత్తి లోడుతో వచ్చిన వాహనాలు రోడ్డుపైనే నిలవడంతో వాహనదారులకు ఇబ్బంది ప్రమాదాలు అయ్యే అవకాశాలు ఉన్నాయని ప్రజలు ఆవేదన పొలాలకు పోయి రైతులకు ఎటునుంచి ఏ వాహనం పైకి వస్తుందని భయందోళనకు గురవుతున్నారు. పత్తి మిల్లు దగ్గర లారీలు నిలబడకుండా చూడవలసిన అవసరం ఉందని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

*-నారాయణపేట, నవంబర్ 26 (నిఘా న్యూస్):*

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**మేడిపల్లి, నవంబర్ 26 (నిఘా న్యూస్):** నిర్వహణ పనులు, చెట్ల కొమ్మలను కత్తిరించడం వలన 33/11కేవీ పర్వతపూర్ సబ్ స్టేషన్ నుండి 11 కేవీ విష్ణు పూరి ఫీడర్ వెలువడింది దీని కారణంగా ఈనెల 27వ తేదీ బుధవారం ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు పూర్తి విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పిర్జాదిగూడ ఏ ఈ ఆర్ సత్యనారాయణ రెడ్డి ఓ ప్రకటనలు తెలిపారు. ఆ సమయంలో విష్ణుపురి కాలనీ, లేక్ వ్యూ కాలనీ, భవానీ నగర్, పన్నాల ఎన్క్లేవ్, సాయి కృష్ణ నగర్ ఫేజ్ 1 అండ్ 2,వినాయకన్ నగర్, సాయి ఐశ్వర్య కాలనీ రోడ్డు నెంబర్ 1 అండ్ 2, హరిణి మెన్షన్, సత్య నారాయణ పురం అపార్ట్మెంట్స్, రోడ్డు నెంబర్ 6 మొదలగు కాలనీలలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. వినియోగదారులు వ్యాపారస్తులు తమ సిబ్బందితో సహకరించాలని పిర్జాదిగూడ ఏఈ ఆర్. సత్యనారాయణ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ దుకాణాల సముదాయానికి వేలంపాట

### మున్సిపల్ కమిషనర్ కమిషనర్ గణేష్ రెడ్డి



**తూప్రాన్, నవంబర్ 26 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ లోని దుకాణ సముదాయాలకు కిరాయి పద్ధతిన కేటాంచుటకు ఈ నెల 28న బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు కమీషనర్ పాతూరి గణేష్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని పాత పుర పాలక కార్యాలయం వద్దనున్న ఐదు దుకాణాలకు, మోర్ సూపర్ మార్కెట్ ఎదురుగా ఉన్న నాలుగు వందల గజాల ఖాళీ స్థలాన్ని కిరాయి పద్ధతిన కేటాయించుటకు వేలంపాట నిర్వహిస్తామన్నారు. ఈ నెల 27 దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. ఆసక్తి కలిగిన వారు ముందుగా పాత పురపాలక కార్యాలయం ప్రక్కన ఉన్న షాప్ లకు లక్ష రూపాయల డిడి కమీషనర్ పేరు పైన తీసుకొని పురపాలక కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని వాటితో పాటు సంబంధిత కాగితాలను జత చేసి ఇవ్వాలని, మోర్ సూపర్ మార్కెట్ ఎదురుగా వున్న 4 వందల గజాల ఖాళీ స్థలానికి 2లక్షలు రూపాయల డిడి కమీషనర్ పేరు పైన తీసుకొని పురపాలక కార్యాలయంలో దరఖాస్తు వెంట జత చేసి ఇవ్వాలని తూప్రాన్ కమిషనర్ అధికారికంగా ప్రకటించారు.

## స్కాట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం




**శ్రీకాళహస్తి, నవంబర్ 26 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు జిల్లా బాలుర ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగినది. అనంతరం స్కాట్ మాస్టర్ ఎస్.కె.అజారుద్దీన్, గైడ్ కెప్టెన్ పద్మావతి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ ని అందరూ ప్రతి రోజూ స్మరించుకోవాలని, చిన్నతనంలోనే మన రాజ్యాంగాన్ని చదువుకోవాలని కోరారు. అనంతరం స్కాట్స్ అండ్ గైడ్స్ చేత ప్రతిజ్ఞ చేయించారు.

## సమయపాలన పాటించని పశువుల ఆసుపత్రి డాక్టర్లు



**నారాయణపేట, నవంబర్ 26 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా ర్ మండల కేంద్రంలోని చిన్న పోర్ల గ్రామంలో ఉట్కూరు ప్రభుత్వ పశు వైద్యశాల వీధిలో నిర్వహిస్తున్న అధికారులు వైద్యశాలకు వస్తారు కానీ సమయపాలన పాటించరు. సంబంధించిన అధికారి నిర్లక్ష్యం వల్లనే ఇష్టారాజ్యంగా విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారి చిన్నపోర్ల పశు వైద్యశాలపై నిఘా పెట్టవలసిన అవసరం ఉందని రైతులు జిల్లా అధికారులను వేడుకున్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ ను సన్మానించిన ఎమ్మెల్సీ



**రామడుగు, నవంబర్ 26 (నిఘా న్యూస్):** కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాల్ రావు పేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించిన బొమ్మరవేని తిరుమల తిరుపతి ముదిరాజ్ ను కరీంనగర్ లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మంగళవారం శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవ చేస్తూ రాబోవు రోజుల్లో ఉన్నత పదవులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గుర్రాల మల్లేశం ముదిరాజ్, యువత రాష్ట్ర అధ్యక్షులు పండుగ బాలు ముదిరాజ్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ బాసవేణి శ్రీనివాస్, రామడుగు సొసైటీ అధ్యక్షులు జిట్టవేని రాజు, చీకట్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మంగళపల్లిలో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**వేములవాడ, నవంబర్ 26 (నిఘా న్యూస్):** నెరవేరిన మంగళపల్లి గ్రామస్తుల చిరకాల కోరిక కోనరావుపేట మండలం మంగళపల్లి గ్రామస్తుల చిరకాల కోరిక సుద్దాల క్రాస్ రోడ్డు నుండి మంగళపల్లి రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం కోటి 30 లక్షలతో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ నిర్వహించారు. గ్రామస్తులు, మహిళలు ప్రభుత్వ విప్ కు బతుకమ్మలు, బోనాలతో ఘన స్వాగతం పలికారు.

## జాతీయ షూటింగ్ బాల్ పోటీలకు ఆల్ఫోర్స్ విద్యార్థులు



**రామడుగు, నవంబర్ 26 (నిఘా న్యూస్):** రామడుగు మండలం గోపాలరావుపేట్ గ్రామాలలోని ఆల్ఫోర్స్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు వంశిక, శ్రీహర్ష లు షూటింగ్ బాల్ పోటీలలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్టు పాఠశాల యాజమాన్యం మంగళవారం తెలిపారు. షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ నెలలో జరిగిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ పోటీలలో మంచి ప్రతిభను కనబరిచి ఈనెల 28, 29, 30 తేదీలలో బీహార్ రాష్ట్రంలో నిర్వహించబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ విద్యార్థులను ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటుగా అన్ని రంగాల్లో ముందడుగు వేయాలని సూచించారు.

## చికిత్స పొందుతూ ఏఎస్ఐ మృతి



**కరీంనగర్, నవంబర్ 26 (నిఘా న్యూస్):** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సిసిఆర్బి విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఎఎస్ఐ టి రామస్వామి ఈనెల 17న ప్రమాదవశాత్తు ఇంట్లో సిలిండర్ పేలి అగ్ని ప్రమాదానికి గురయ్యారు. అత్యవసర చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం ఆయన మృతి చెందారు.

## మేడ్చల్ డిపోలో ప్రగతి చక్రం పురస్కారాలు




**మేడ్చల్, నవంబర్ 26 (నిఘా న్యూస్):** మేడ్చల్ డిపో లో ప్రగతి చక్రం పురస్కారాలు అట్టహాసంగా నిర్వహించారు. అక్టోబర్ నెలలో అత్యధిక ఇన్సెంటివ్ సాధించిన కండక్టర్లకు, అత్యధిక ఇంధన పొదుపు చేసిన డ్రైవర్లకు, బ్రేక్ డౌన్ లేకుండా బస్సులను మెయింటనేన్స్ చేసిన మెకానిక్, శ్రమిక్ లను డిపో మేనేజర్ సుధాకర్ శాలువా, ప్రసంసా పత్రాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ జి.రామారావు, అసిస్టెంట్ ఇంజనీరు వి. స్నేహలత, డిఎం ఆఫీస్ సూపరింటెడెంట్ పి ఎస్ ఎన్ రావ్, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

### వ్యవసాయానికి పెద్దపీట..

# ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి

**మేడ్చల్, నవంబర్ 26 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్,పాలక వర్గం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ భాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విశేషంగా కృషి చేస్తున్నారని అన్నారు. మార్కెట్ కమిటీ పాలక వర్గం రైతుల అభివృద్ధి కోసం పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు



తెలియజేశారు. అనంతరం కండ్లకోయలో నూతనంగా నిర్మించిన మార్కెట్ కమిటీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయం చైర్మన్ డాక్టర్ రియాజ్, తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభా రాణి, కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ కొల్లాన్ హనుమంత్ రెడ్డి,రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భూపాతి రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సరిత వెంకటేష్,తెలంగాణ రాష్ట్ర హాజ్ కమిటీ మెంబెర్ మహమ్మద్ ముజీబుద్దీన్,మేడ్చల్ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ బొమ్మలపల్లి నర్సింహా యాదవ్,మేడ్చల్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ ఛైర్మెన్ దీపిక రెడ్డి, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ యాదవ్, ఘట్కేసర్ మున్సిపాలిటీ చైర్మన్ మల్లి పావని జంగయ్య యాదవ్,జవహార్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శాంతి గౌడ్,మేడ్చల్ నియోజకవర్గం మండల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ కార్యాలయంలో రాజ్యాంగ వేడుకలు

**నారాయణపేట, నవంబర్ 26 (నిఘా న్యూస్):** భారత రాజ్యాంగాన్ని అధికారికంగా ఆమోదించిందని, అందుకు ప్రతి సంవత్సరం నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని అంగీకరించిన రోజుగా జరుపుకుంటామని డి.ఎస్.పి నల్లపు లింగయ్య తెలిపారు. మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, భారత రాజ్యాంగ పీఠిక ను పోలీస్ అధికారులు సిబ్బంది చదవడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పీ నల్లపు లింగయ్య మాట్లాడుతూ 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని అధికారంకంగా ఆమోదించినందున ఈ రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి వచ్చింది అప్పటినుంచి మనం గణతంత్ర దేశంగా మారం అని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో ప్రధాన పాత్ర పోషించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగా పిలుస్తామని తెలిపారు. భారత



రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం అని ఇది ప్రజలకు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వం, వంటి హక్కులను అందిస్తుందని తెలిపారు.

## కామిత ఫలాలనిచ్చే మాసం కార్తీక మాసం

**ప్యాపిలి, నవంబర్ 26 (నిఘా న్యూస్):** ఇహపర సౌఖ్యాలు ప్రసాదించి, చతుర్విధ పురుషార్థాల సాధనకు, ఉపాసనకు అనుకూల మైన మాసం కార్తీక మాసం అని, ప్రముఖ ధార్మిక ప్రవచకులు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ తొగట సురేశ్ బాబు అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ప్యాపిలి లోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాల భాగంగా మొదటి రోజు కార్తీక మాస విశిష్టతపై ప్రవచించారు. ఈ కార్యక్రమానికి ముందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మాట్లాడుతూ మన ఆచారాలన్నీ ప్రకృతితో ముడిపడి ఉన్నవేనని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు ధర్మ ప్రచార మండలి సభ్యులు డాక్టర్ దేవి దయానంద సింగ్, శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ ఈశ్వర



స్వామి దేవస్థానం నిర్వాహకులు కంచి నరేశ్ కుమార్, ఎం. రామాంజనేయులు, రంగనాథ్, కె.లక్ష్మీ రంగయ్య శెట్టి, అంకాల పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు గోపాల్ రెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కార్మిక,కర్షక వ్యతిరేక విధానాలు విడనాడాలి




### అఖిల పక్ష కార్మిక,కర్షక సంఘాల డిమాండ్

**శ్రీకాకుళం, నవంబరు 26 (నిఘా న్యూస్):** కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఎపి.వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పి.తేజేశ్వరరావు, ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి కె.శ్రవంతి,ఎస్.కే. ఎమ్ జిల్లా కన్వీనర్ టి.ప్రకాష్,రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి టి.అరుణ, ఎఐయుటియుసి నాయకులు సురేష్, ఐఫ్టీయు నాయకులు ఎస్.కృష్ణవేణి, వైఎస్ఆర్.టియు జిల్లా అధ్యక్షులు ఎస్. వెంకటరావు హెచ్చరించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్త పిలుపులో భాగంగా ఆల్ ట్రేడ్ యూనియన్స్, సంయుక్త కిసాన్ మోర్చా సంఘాలు ఆధ్వర్యంలో శ్రీకాకుళం ఆర్ అండ్ బి బంగ్లా నుండి కలెక్టర్ కార్యాలయం వరకు వద్ద ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి సంకీర్ణ ప్రభుత్వం,రాష్ట్రంలో టిడిపి,జనసేన కూటమి ప్రభుత్వం కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని అన్నారు. ధర్నా అనంతరం కలెక్టర్ కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా జిల్లా అధ్యక్షులు పొందూరు చందర్రావు,కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.రమణ పి.ప్రసాదరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.ప్రసాదరావు, జి. సింహాచలం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే.నాగమణి, కె.సూరయ్య,నగర కన్వీనర్ ఆర్.ప్రకాశ్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.షణ్ముఖరావు, జిల్లా నాయకులు తమిరి తిరుపతిరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణి అప్పల రాజు,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఉప్పాడ సూర్యనారాయణ,చుక్క రాము, పంచిరెడ్డి అప్పారావు,సీపీఐ జిల్లా నాయకులు బలగ శ్రీరామ్మూర్తి, వివిధ సంఘాల నాయకులు ఎస్.రాజశేఖర్,ఎన్. వి.రమణ, హెచ్. ఈశ్వరరావు, ఎన్. షణ్ముఖరావు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సరిహద్దుల్లో ఆటోమేటిక్ సీసీ కెమెరాలు

### ప్రమాదాలు నివారిద్దాం ప్రయాణం సాఫీగా సాగిద్దాము

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**రాజన్న సిరిసిల్ల, నవంబర్ 26 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టడం లో భాగంగా పోలీస్ వారు సీ సి కెమెరాలు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలు,ర్యాష్ డ్రైవింగ్ చేసిన వాహనాలు, జిల్లాకు వచ్చే అనుమానిత వాహనాలను గుర్తించేందుకు జిల్లా సరిహద్దుల్లో జిల్లా కేంద్రానికి వచ్చి వెళ్లే వాహనాలను గుర్తించేందుకు ఆటోమేటిక్ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది, అందులో భాగంగా మంగళవారం జిల్లెళ్ళ వద్ద ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ కెమెరాను ప్రారంభించిన జిల్లా ఎస్పీ గారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఇదివరకే నేతన్న చౌక్ వద్ద ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్ వద్ద అత్యాధునిక కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, దానితో పాటుగా జిల్లా సరిహద్దుల్లో (జిల్లెళ్ల, గంబిరావుపేట, రుద్రంగి, కోదురుపాక) ఆధునిక ఆటోమేటిక్ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తద్వారా వాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణించిన, ట్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్ ర్యాష్ డ్రైవింగ్ చేసినా,అనుమానిత వాహనాలు వచ్చిన ఈ ఆటోమేటిక్ సిసి కెమెరాల ద్వారా గుర్తించి వీటి ఆధారంగా



నిబంధనలు ఉల్లఘించిన వాహనాలను, అనుమానిత వాహనాలను గుర్తించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు ఖచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలతో పాటు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిఐ మొగిలి, ఎస్.ఐ.రామ్మోహన్ సిబ్బంది ఉన్నారు.



శ్రీకాళహస్తి పట్టణంలో స్వయంభు స్వామి ఆశ్రమంలో తమిళనాడు రాష్ట్రం తిరుమంగళం చిదంబరేశ్వర ఆలయం శ్రీ గణేష్ స్వామి వారు తల్లి జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనార్థం విచ్చేశారు. గణేష్ స్వామి వారిని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు స్వామి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం స్వామి అమ్మవార్ల శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబిలి స్వామి, వేణు, ముని కుమార్, ప్రసాద్, ఈశ్వర్ సాయి స్వామివారి శిష్యులు పాల్గొన్నారు.

*-శ్రీకాళహస్తి, నవంబర్ 26 (నిఘా న్యూస్):*

## నిలిచిపోయిన దర్గా కమ్యూనిటీ భవనం నిర్మాణ పనులు

### నిర్మాణ పనులు పూర్తి చేయుంచాలని ఎమ్మెల్యేకు వినతి




**పహాడీషరీఫ్, నవంబర్ 26 (నిఘా న్యూస్):** దర్గా కమిటీ హాలు నిర్మాణాన్ని పూర్తి చేయించేందుకు కృషి చేయాలని కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ సమీర్ అన్నారు. నియోజవర్గ ఎమ్మెల్యే సబితా రెడ్డిని దర్గా కమిటీ ఉపాధ్యక్షులు షేక్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబాతో ఆయన కలిసి మహేశ్వరం గ్రామ హాజరత్ సయ్యదినా కమల్ షావలి దర్గా ముస్లిం కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి చేయించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ దర్గా కమ్యూనిటీ హాల్ నిర్మాణం ప్రారంభమై పై కప్పు పూర్తయింది అన్నారు. అనంతరం కొన్ని కారణాలవల్ల కమ్యూనిటీ ఆ నిర్మాణం సంబంధించి నిధులు వెనక్కి వెళ్లిపోయాయన్నారు. నిర్మాణ పనులు నిలిచిపోయాయి అన్నారు. కమిటీ హాల్ నిర్మాణం పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ త్వరలో నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు అన్నారు. ఈ కార్యక్రమంలో అమీర్పేట గ్రామ ముస్లిం కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ జలాలుద్దీన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హాబీరుద్దీన్ యువ నాయకుడు మహమ్మద్ అబ్దుల్ నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రాణి తిరుమలదేవి కాలేజీలో రాజ్యాంగ దినోత్సవం




**ప్రొద్దుటూరు, నవంబర్ 26 (నిఘా న్యూస్)బీ** స్థానిక రాణీ తిరుమల దేవి కళాశాలలో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ 75వ డైమండ్ జూబ్లీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ టీ.చంద్ర శేఖర్ రెడ్డి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి భారత రాజ్యాంగం అమూల్యమైన ప్రాధాన్యతను విద్యార్థిని విద్యార్థులకు తెలియపరుస్తూ భారత రాజ్యాంగం మౌలిక సూత్రాలకు అందరూ కట్టుబడి నడుచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక ఆధ్యాపకేత బృందం పాల్గొని కాన్స్టిట్యూషన్ డే ప్రతిజ్ఞ చేశారు.

### జై భీమ్ సేన ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం



**వలిగొండ, నవంబర్ 26 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజు పల్లి గ్రామంలో జై భీమ్ సేన కమిటీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ సేన అధ్యక్షులు వల్లమల్ల రత్నయ్య మాట్లాడుతూ 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించారని అన్నారు. 2015 నుండి రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ సేన ఉపాధ్యక్షులు కట్ట సురేష్ ,ఆర్గనైజింగ్ సెక్రటరీ నీలం నరేందర్, కల్చరల్ సెక్రటరీ నీలం నరేష్ ,కమిటీ సభ్యులు సంగిశెట్టి మాణిక్యరావు, ఎర్ర భూపాల్, వల్లమల్ల శంకరయ్య, వల్లమల్ల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి

## ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి

**తాండూరు, నవంబర్ 26 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటేనే గ్రామాలు అన్ని విధాల అభివృద్ధి చెందుతాయని, అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంలో ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ హామీ పథకం పనుల జాతరను పురస్కరించుకుని బషీరాబాద్ మండల పరిధిలోని మంతటి గ్రామానికి ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పనులకు నిధులు మంజూరు చేయకుండానే శిలాఫలకాలతో శంకుస్థాపనలు చేశారని గత పాలకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుపేదలకు నూతన తెల్ల రేషన్ కార్డులు పంపిణీ చేసిన పాపాన పోలేదని గత ప్రభుత్వ పాలకులపై మండిపడ్డారు. మిగులు తెలంగాణను అప్పగిస్తే అప్పుల తెలంగాణగా చేసిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందని సభా ముఖంగా గుర్తు చేశారు. గతంలో డీఎస్సీ పరీక్షలు నిర్వహించకపోగా, కాంగ్రెస్ ప్రభుత్వంలో డీఎస్సీ పరీక్షలు నిర్వహించి ఉపాధ్యాయుల నియామకం చేస్తుంటే ఓర్వలేక పోయారని టిఆర్ఎస్ నాయకులపై ఘాటుగా విమర్శించారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడం జరిగిందని, ఇప్పుడు మళ్లీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ప్రజలకు




భరోసా కల్పించారు. ఇంతవరకు 18 వేల కోట్లు రైతు రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు. అర్హులందరికీ రైతు రుణమాఫీ చేయడం జరుగుతుందని రైతులకు నమ్మకం కల్పించారు. మంతటి గ్రామంతో పాటు, నియోజక వర్గంలోని అన్ని గ్రామాలను అన్ని విధాల అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఐకెపి ఆధ్వర్యంలో మహిళా సంఘం సభ్యులకు మంజూరైన కోటి 20 లక్షల చెక్కును మహిళలకు అందించారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్ష్యం అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్, తహసీల్దార్ వై. వెంకటేష్, తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, నావంద్గి సొసైటీ చైర్మన్ వెంకట రాంరెడ్డి, వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవ రెడ్డి, వైస్ చైర్మన్ చందర్ నాయక్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కలాల్ నర్సింహులు గౌడ్, ఏ.పీ.ఎం పద్మారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మాణిక్ రెడ్డి, మంతటి సురేష్, మహేందర్ రెడ్డి, మండల స్థాయి అధికారులు, మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి

### నంద్యాల ఎమ్మెల్యే వరద రాజులరెడ్డి



**ప్రొద్దుటూరు, నవంబర్ 26 (నిఘా న్యూస్):** కూటమి ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తుందని ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో కేంద్ర ప్రభుత్వ సామాజిక ఆలింకో సంస్థ వారు 650 వికలాంగుల వాహనాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పాల్గొని దివ్యాంగులకు వాహనాలను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవం నాడు వికలాంగులకు వాహనాలను పంపిణీ చేయడం చాలా సంతోషకరమన్నారు. వికలాంగులు చాలా నిబద్ధతతో పనిచేస్తుంటారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారందరికీ పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందని వివరించారు. ఇంకా ఎవరికన్నా పెన్షన్లు రాకుంటే పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకుంటే పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సాయిశ్రీ, డిఈఓ మీనాక్షి, తహసీల్దార్ గంగయ్య, మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున, ఏడి కిషోర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలోనే రాజ్యాంగ పరిరక్షణ సాధ్యం

### ప్రొద్దుటూరు కాంగ్రెస్ కో ఆర్డినేటర్ ఇర్ఫాన్ బాషా



**ప్రొద్దుటూరు, నవంబర్ 26 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పాలనతోనే రాజ్యాంగ పరిరక్షణ సాధ్యమని ప్రొద్దుటూరు కాంగ్రెస్ కో ఆర్డినేటర్ ఇర్ఫాన్ బాషా అన్నారు. మంగళవారం 75 వ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళు లు అర్పించారు. అనంతరం ఇర్ఫాన్ బాషా మాట్లాడుతూ బి ఆర్ అంబెద్కర్ ఎంతో కృషితో రాజ్యాంగాన్ని నిర్మించారని, అయన చేసిన కృషి మరువలేనిదన్నారు. ఈ రోజు దేశంలో ప్రతి ఒక్కరికి సమాన హక్కులు అన్నాయి అంటే అది కేవలం రాజ్యాంగ ప్రతిఫలమే అన్నారు. అటువంటి రాజ్యాంగాన్ని నిర్మించిన గొప్ప వ్యక్తి బి ఆర్ అంబెద్కర్ అని కొనియాడారు. రాబోవు రోజుల్లో కేంద్రంలో ఇటు రాష్ట్రంలో ప్రజల పక్షాన నిలబడే కాంగ్రెస్ పార్టీని ఆదరించి ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని కల్పించాలని కోరారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**పెద్దశంకరంపేట, నవంబర్ 26 (నిఘా న్యూస్):** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత దళిత హక్కులకు మార్గదర్శకుడు బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని మరి జాతీయ చట్ట దినోత్సవంగాకూడా పిలుస్తారని అన్నారు. బిజెపి మండలం పార్టీ అధ్యక్షులు కోణం విట్టల్, ఓబిసి మోర్చా శ్రవణ్ కుమార్, బుదాల కృష్ణ, శ్రీశైలం, తదితరులున్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కు సన్మానం



**మేడ్చల్, నవంబర్ 26 (నిఘా న్యూస్):** మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయ గ్రామానికి చెందిన ఎర్రోళ శ్రీనివాస్ విజయ మంగళవారం నాడు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తుడుం రమేష్ బాబు ఆధ్వర్యంలో ఆమె నివాసానికి తరలి వెళ్లి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాదయ్య, సుధాకర్,శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి దిక్సూచిగా బిఆర్ఎస్ పాలన

## బిఆర్ఎస్ దీక్షా దివస్ ఇంచార్జి దేవీ ప్రసాద్

**సంగారెడ్డి, నవంబర్ 26 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు (కేసీఆర్) చేసిన త్యాగాలను స్మరించుకుంటూ నవంబర్ 29న నిర్వహించనున్న "దీక్షా దివస్"ను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఇన్‌ఛార్జి దేవీ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఐదు నియోజకవర్గాల కార్యకర్తల సమావేశంలో సంగారెడ్డి ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం తెలంగాణ ఉద్యమ చరిత్రను స్మరింపజేస్తుందని తెలిపారు. ఉద్యమానికి సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్‌ను దీక్ష దివస్‌లో ఏర్పాటు చేయాలని సూచించారు. తెలంగాణ చరిత్రపై దృష్టి భవిష్యత్తు లక్ష్యాలు ఈ కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపేందుకు తోడ్పడుతుందని, భవిష్యత్ ఉద్యమాల దిశగా నిర్ణయాలు తీసుకునేందుకు ఒక వేదికగా ఉంటుందని నాయకులు పేర్కొన్నారు. కేసీఆర్ సంకల్పం, తెలంగాణ సాధన కోసం చేసిన పోరాటాల గురించి భవిష్యత్తు తరాలకూ అవగాహన కల్పించడం అవసరమని చింతా ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 11



నెలల కాలంలోనే పది ఏళ్ల తెలంగాణ అభివృద్ధిని విధ్వంసం చేసేందుకు కాంగ్రెస్ కుట్రలు చేస్తుందని తెలిపారు.కాంగ్రెస్ పాలన రాష్ట్రాన్ని దిగజార్చే పనిలో ఉందని పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణకు ప్రపంచ గుర్తింపు దక్కిందని అన్నారు.ప్రజలకు, కార్యకర్తలకు పిలుపు. కందిలోని జిల్లా పార్టీ కార్యాలయంలో దీక్షా దివస్ నిర్వహించనున్నామని, ప్రజా ప్రతినిధులు, మాజీ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు తప్పనిసరిగా హాజరు కావాలని పిలుపు నిచ్చారు.ఈ దీక్షా దివస్‌ను విజయవంతం చేసి తెలంగాణ చరిత్రకు గౌరవం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావ్,నారాయణ ఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూ పాల్ రెడ్డి, అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ డిసిసి చేర్మెన్ శివకుమార్, బిఆర్ ఎస్ నాయకులు బుచ్చిరెడ్డి, పట్నం మాణిక్యం, మల్ల గౌడ్, జిన్నారం వెంకటేశం గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ శ్రీధర్రెడ్డి కోడూరు రమేష్, తది తరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**ముస్తాబాద్, నవంబర్ 26 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.రాజ్యాంగ రచన దాని ప్రాముఖ్యత, ఆచరించవలసిన విధానాలు,ప్రభుత్వ ఏర్పాటు రాజ్యాంగ పీఠక వంటి విషయాలు విద్యార్థులకు తెలియజేయడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్ తెలియజేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని భారతరత్న ప్రపంచ మేధావి డా.బి.ఆర్.అంబేద్కర్ రూపొందించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్నామని అందుకే భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు. ఉపాధ్యాయుల బృందం స్వరూప,రవింధర్రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులైన వెంకటస్వామి రాజ్యాంగ తయారీ విధానాన్ని, హక్కులను, విధులను విద్యార్థులకు తెలిపారు. క్విజ్, హక్కుల వివరణపై వారి అభినయంతో విద్యార్థులు ప్రదర్శన ద్వారా రాజ్యాంగ




హక్కులను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు. చారీ, సత్యనారాయణ రావు, అనిత, బాలకిషన్,రమణ, రాములు, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా శ్వేత ప్రమాణ స్వీకారం

**కీసర, నవంబర్ 26 (నిఘా న్యూస్):** మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, దమ్మాయిగూడ కాంగ్రెస్ పార్టీ మహిళా ప్రధాన కార్యదర్శి, మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా మంగళవారం ఘనంగా ప్రమాణ స్వీకార మహెూత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత ముదిరాజ్ మాట్లాడుతూ అరుదైన అవకాశాన్ని కల్పించిన మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నకు,కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. మేడ్చల్



జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా త్రికరణ శుద్ధిగా భాద్యతలను నేరవేరుస్తానని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలతోపాటు రైతులకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ అందరి సమస్యలకు పరిష్కార దిశగా అడుగులు వేస్తానని పేర్కొన్నారు. అలాగే మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, కత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హనుమంత్ రెడ్డి, దమ్మాయిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు రామారావు, దమ్మాయిగూడ మైనారిటీ ప్రెసిడెంట్ యునిస్,దప్పు రమేష్, మనోహర్, ఎల్లయ్య, రవి, శీను, శ్రీహరి, సైరా బాను, సులోచన, జయమ్మ, రమణమ్మ, సౌందర్య, సైదా నరసమ్మ, శాంతి, స్వప్న, రేష్మ, ఐషా, మమత తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దీక్షా దివస్ ను విజయవంతం చేయండి

- ఉద్యమ చరిత్రపై చెరిగని సంతకం చేసిన నాయకులు కేసీఆర్
- తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన నవంబర్ 29
- మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి విజ్ఞప్తి

**మేడిపల్లి, నవంబర్ 26 (నిఘా న్యూస్):** తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని మలుపు తిప్పి, ఉద్యమ చరిత్రపై చెరిగిపోని సంతకం చేసిన మహానాయకులు కేసీఆర్. తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన నవంబర్ 29, 2009న కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్షను మరొక్కసారి గుర్తు చేసుకుంటూ బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు నవంబర్ 29న మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో దీక్షా దివస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజుగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే శుభదినం నవంబర్ 29వ తేదీన చేపట్టే దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని దుండిగల్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు శంబిపురం రాజు అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి సన్నాహక సమావేశంలో మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి, పీర్జాదిగూడ బీఆర్ఎస్ నాయకులు జక్క వెంకట్ రెడ్డి పాల్గొనడం జరిగింది. నవంబర్ 29వ తేదీన దీక్షా దివస్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించవలసిన విధివిధానాలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడం




జరిగింది. కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి దీక్ష దివస్ కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. కేసీఆర్ తెలంగాణ సమాజాన్ని ఐక్యం చేసిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ, ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో మళ్లీ రగిలించే విధంగా జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి చైర్మన్ స్వామి గౌడ్, శాసనసభ్యులు కేపీ వివేకానంద, మాధవరం కృష్ణ రావు, లక్ష్మరెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లక్ష్మరెడ్డి, కార్పొరేటర్ కొల్తూరి మహేష్, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, ఏనుగు మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్, యూత్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, యాసరం శ్రీనివాస్, పింగళి జోగిరెడ్డి, శంకర్, ప్రజాప్రతినిధులు, నాయకులు,ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ లిస్టు పూర్తి చేసిన మండల అధికారులు



**తూప్రాన్, నవంబర్ 26 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటర్ నమోదు ప్రక్రియను రాబోయే స్థానిక ఎన్నికల నేపథ్యంలో కొనసాగించి పూర్తి చేయడం జరిగింది. ఇందులో భాగంగా తూప్రాన్ మండలంలోని చనిపోయిన వారి ఓటర్ ఐడిని తొలగిస్తూ నూతనంగా నమోదు చేసుకున్న ఓటర్లను నమోదు చేస్తూ మండలంలోని పలు గ్రామాల వార్డు వైస్ గా పరిశీలన చేసి పూర్తిస్థాయిలో ఓటర్ లిస్ట్ తయారు జరిగింది. వాటిలో ఒడిదుడుకులను గతంలో మండల స్థాయిలోని వివిధ పార్టీల మండల అధ్యక్షులు పిలుపునిచ్చి వారి ఎదుట బహిర్గతం చేశారు ఓటర్ లిస్ట్ లోని లోపాలను కంప్లైంట్ ద్వారా వచ్చిన ఒడి దుడుకులను సరిచేస్తూ చివరి ఓటరు లిస్టును మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజెంటేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, శేషాద్రి, టిఆర్ఎస్ తూప్రాన్ మండల అధ్యక్షులు బోల్లంపల్లి బాబుల్ రెడ్డి వివిధ పార్టీల అధ్యక్షులు పాల్గొన్నారు.


## ఉపాధి హామీ కూలీలకు సన్మానం



**ధర్మపురి, నవంబర్ 26 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం మల్లాపూర్ గ్రామంలో ప్రజా పాలన, రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నూతన పనులు ప్రారంభం, ఉత్తమ కూలీలకు అమృత్ సరోవరం వద్ద ప్రతిజ్ఞ చేయించి ఉపాధిహామీ కూలీలను సన్మానించారు. అనంతరం సీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మారం మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ గంధం మహిపాల్,గ్రామ శాఖ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మల్కూరి మహేందర్,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు అశోధ లక్ష్మీ నరసయ్య, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ అశోద కృష్ణ,ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## బతుకమ్మకుంట రహదారిపై ఫుట్ పాత్ ఆక్రమణలు

### పట్టించుకోని అంబర్ పేట ట్రాఫిక్ పోలీసులు



**అంబర్ పేట, నవంబర్ 26 (నిఘా న్యూస్):** అంబర్ పేట బతుకమ్మకుంట ప్రధాన రహదారిపై వెలిసిన ఆక్రమణలను తొలగించడంలో ట్రాఫిక్ పోలీసులు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. శివం రోడ్ నుంచి బతుకమ్మ కుంటకు వచ్చే దారిలో పెట్రోల్ పంప్ వరకు రోడ్డుకు ఒక పక్కన కొందరు ఆక్రమించుకొని వ్యాపారాలు చేస్తున్నారు. ప్రధానంగా వాహనాలు నడిచే రోడ్డుపైనే కొందరు కడాయిలు, రోకళ్ళు, కత్తులు, గొడ్డన్లను పెట్టి విక్రయిస్తున్నారు. దీంతో అసలే రద్దీగా ఉండే రహదారి ఈ ఆక్రమణలా కారణంగా రోడ్డు ఇరుగ్గా మారి ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ రోడ్డు ఆక్రమణలను అంబర్ పేట ట్రాఫిక్ పోలీసులు గమనిస్తున్న ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. రెడ్ బిల్డింగ్–అజాం కాంప్లెక్స్ మార్గంలో ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగించిన ట్రాఫిక్ పోలీసులు ఎటువైపు దృష్టి సారించడం లేదని, దీనివల్ల వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారిందని వారు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీస్ ఉన్నతాధి కారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే జారే
### ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తాను



**అశ్వారావుపేట, నవంబర్ 26 (నిఘా న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలో ఐదు మండలాల్లో రూ.27 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జారే విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి, సుందరీకరణ పనుల జాతర కార్యక్రమంలో భాగంగా అభివృద్ధిపనులనుపరుగులు పెట్టిస్తున్నామన్నారు. నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రంలో మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడంమే నా లక్ష్యమని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన హామీలలో భాగంగా ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు చేస్తానని గ్రామాల్లో అంతర్గత డ్రైనేజీలు నిర్మాణం చేపడతానని, సీసీ రోడ్లు నిర్మాణం చేపడతానని హామీ ఇచ్చారు. త్వరలో తన సంవత్సర ప్రగతి నివేదికను వెల్లడిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పశువుల షెడ్డు పనులు ప్రారంభం
### ఎంపీడీవో రఫీక్ ఉన్నిసా



**పెద్దశంకరంపేట, నవంబర్ 26 (నిఘా న్యూస్):** పెద్దశంకరంపేట మండలం మల్కాపూర్ గ్రామంలో గ్రామీణ ఉపాధి పథకంలో భాగంగా మన ఊరిలో పనుల జాతర ద్వారా రైతులు పశువుల పాకలు, సద్వినియోగం చేసుకోవాలని పెద్దశంకరంపేట ఎంపీడీవో రఫీక్ ఉన్నిసా స్పష్టం చేశారు. మంగళవారం పశువుల షెడ్డు ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసా ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలన్నారు. ఈజీఎస్ ఇంచార్జ్ ఏపిఓ నవాజ్, టెక్నికల్ అసిస్టెంట్ మోహన్, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు, పంచాయతి కార్యదర్శి స్వప్న, తదితరులున్నారు.

## పాలిటెక్నిక్ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం



**పెబ్బేరు, నవంబర్ 26 (నిఘా న్యూస్):** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల పెబ్బేరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులందరూ ప్రతిజ్ఞ చేశారు. ప్రిన్సిపాల్ జయచంద్ర మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారానే నేడు అందరూ ఫలాలను అందుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు దశరథ్ నాయక్, తిరుపతి,క్రాంతి,రాఘవరెడ్డి,సుధా, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## శంషాబాద్ లో త్వరలో డయాలసిస్ కేంద్రం
### ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గ లత



**శంషాబాద్, నవంబర్ 26 (నిఘా న్యూస్):** శంషాబాద్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఐదు పడకల డయాలసిస్ కేంద్రం మంజూరు అయిందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గ లత వెల్లడించారు. ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ జనరల్ మేనేజర్ రాంబాబు నాయక్ డయాలసిస్ కేంద్రం ఏర్పాటును పరిశీలించారని తెలిపారు. వారు మాట్లాడుతూ డయాలసిస్ బాధితులకు పది రోజుల్లో డయాలసిస్ కేంద్రం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బద్ది పోచమ్మ బోనాల జాతర



**వేములవాడ, నవంబర్ 26 (నిఘా న్యూస్):** వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ తల్లి ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి ఇష్టమైన రోజు కావడం మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో కుటుంబ సమేతంగా బోనాల నైవేద్యాలు సమర్పించేందుకు బారులు తీరారు. అందర్నీ చల్లంగా చూడు తల్లి అంటూ అమ్మవారిని భక్తజనం వేడుకున్నారు. సోమవారం రాజన్నను దర్శించుకున్న భక్తులు మంగళవారం అమ్మవారి సేవలో తరించడం ఆనవాయితీ వస్తోంది కార్తీక మాసం చివరి వారం కావడంతో అధికంగా వచ్చిన భక్తులు.

# రాజ్యాంగంలో బీసీ ల హక్కులను అమలు చేయాలి

### కేంద్ర ప్రభుత్వం కుల గణన చేపట్టాలి
### మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి




**మల్కాజిగిరి, నవంబర్ 26 (నిఘా న్యూస్):** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భముగా మంగళ వారం మల్కాజిగిరి నియోజక వర్గం పరిధి బిసి కుల సంఘాల నాయకులతో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బిసి ల పక్షాన నిలబడి మాట్లాడడం గర్వంగా ఉన్నదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బిసి కులగణన విధి విధానాలను 2001వ సంవత్సరం జరిపిన జనగణన, సుప్రీం కోర్టు మార్గదర్శకాల ఆధారంగా బిసి ల రిజర్వేషన్ యాభై శాతానికి మించరాదని గెజిట్ లో పొందుపరచిన అంశాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వానికి బిసి ల సంక్షేమం పై చిత్తశుద్ధి ఉంటే డెబ్బై శాతం ఉన్న బీసీలకు యాభై శాతం రిజర్వేషన్ పరిమితం ఎందుకు చేస్తున్నట్టు అని అడిగారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దీనిపై పునరాలోచన చేయాలి అన్నారు. బిసి కులగణన సర్వేను ప్లానింగ్ కమిషన్ ద్వారా నిర్వహించడంతో రాజకీయ పరమైన సమస్యలు తలెత్తుతాయని, ప్రత్యేక విభాగంతో కుల గణన చేపట్టాలని, లేనట్లయితే రాజకీయ ప్రాతినిధ్యం లేని కొన్ని బిసి కులాలకు అన్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. ఇప్పటికే చాలా బిసి కులాలను గుర్తించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం ప్రదర్శిస్తుంది. కేంద్ర ప్రభుత్వం ఆద్వర్యంలో ద్వారా కూడ కులగణన నిర్వహించి కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కోరారు. బిసి ల చైతన్యమే లక్ష్యంగా కులాలకతీతంగా తాను పోరాటం చేస్తానని రాజశేఖర్ రెడ్డి ప్రకటించారు. కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్డి నాయకులు బిసి లను అనచివేసేందుకు రాజకీయ కుట్రలు చేస్తున్న సందర్భంలో మల్కాజిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాత్రం బిసి ల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం పోరాటం చేస్తాను అనడం గొప్ప పరిణామంగా చెబుతూ.. ఆయన మన రాజన్న అంటూ పలువురు బీసీ కుల సంఘాల నాయకులు మాట్లాడారు. మల్కాజిగిరి బిసి కులాల ఐక్యవేదిక అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి పై పాట పాడి ఈ సందర్బంగా తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కుల సంఘాల రాష్ట్ర స్థాయి, కేంద్ర స్థాయి నాయకులు, కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్, రాజకీయాలకు అతీతంగా బిసి నాయకులు పాల్గొన్నారు.

# దొరల గడీల్లో కాదు ప్రజల మధ్యలో ఉంటాము



### హామీలన్నీ నెరవేర్చి తీరుతాం
### చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**రామడుగు, నవంబర్ 26 (నిఘా న్యూస్):** ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన ఆరు హామీలు, సంక్షేమ పథకాలు ఒక్కొక్కటిగా అమలు పరుస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదే అని చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. రామడుగు మండలం వన్నారం గ్రామంలో సుమారు 53 లక్షల పైచిలుకు రూపాయలతో నూతన గ్రామపంచాయతీ భవనంతో పాటు పలు అభివృద్ధి పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజా విజయోత్సవ కార్యక్రమం అంతటా జరుపుకుంటున్నామని తెలిపారు. దేశంలోనే ఏ రాష్ట్రం కూడా చేయనంతగా ప్రజలకు రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. చొప్పదండి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో రోల్ మోడల్ గా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో గ్రామ పంచాయతీ బిల్డింగ్ నిర్మాణానికి 20 లక్షల రూపాయలు, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి 20 లక్షల రూపాయలు, ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి 10 లక్షల 50 వేల రూపాయలతో పాటు వరద కోతకు గురైన భూములకు పరిహారంగా సుమారు 4 లక్షల 30 వేల రూపాయలు కేటాయించినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో లాగా కాంగ్రెస్ ప్రభుత్వం దొరల గడిల్లో కాదని ఎప్పటికీ ప్రజల మధ్యలో ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. తమ గ్రామానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వచ్చిన సందర్భంగా గ్రామస్తులు ర్యాలీగా బయలుదేరి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల తిరుపతి ముదిరాజ్, మండల ప్రత్యేక అధికారి అనిల్ ప్రకాష్ కిరణ్, తహసిల్దార్ వెంకటలక్ష్మి, ఎంపిడిఓ రాజేశ్వరి, ప్యాక్స్ కొక్కెరకుంట చైర్మన్ ఒంటెల మురళీ కృష్ణ రెడ్డి, అల్గి చైర్మన్ ఉప్పుల అంజనీ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మరవేని తిరుపతి ముదిరాజ్, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ శుక్రొద్దిన్, తాజా మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్, దేశరాజ్ పల్లి తాజా మాజీ సర్పంచ్ కొల రమేష్, ఏ పి ఓ రాధ తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం



### తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి, నవంబర్ 26 (నిఘా న్యూస్):** తిరుపతి ప్రజల ఇలవేల్పు తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో జరుగుతున్న పనులను తర్వలో పూర్తి చేస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. రానున్న గంగ జాతర నాటికి ప్రజలకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించడం తమ బాధ్యతని ఆయన తెలిపారు. మంగళవారం ఆలయ ఆవరణలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం ఆలయ అధికారులతో ఎమ్మెల్యే సమావేశమైయ్యారు. ఆలయంలో జరుగుతున్న పనుల తీరును ఇంజినీరింగ్ అధికారలు ఎమ్మెల్యేకి వివరించారు. దేవాదాయ శాఖ,టిటిడి, దాతలు ఇచ్చిన నిధులతో చేపట్టిన పనులు 70 శాతం వరకు పూర్తయినట్లు వారు ఎమ్మెల్యేకి తెలిపారు. మిగిలిన పనులను వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని అధికారులు ఎమ్మెల్యేకి తెలిపారు. నడివీధి గంగమ్మగా పూజలందుకుంటున్న శ్రీవేంకటేశ్వర స్వామి చెల్లెలు ఆలయ అభివృద్ధికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే చెప్పారు. వచ్చే ఏడాది మే నెలలో జరిగే గంగ జాతర నాటికి అన్ని పనులు పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. గంగమ్మ తల్లి దర్శనంలో వివక్ష లేకుండా చూడటంతోపాటు ఆలయ సాంప్రదాయాలు తూచతప్పకుండా అమలు అయ్యేలా చూస్తామని ఆయన స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధికి దాతలు ఇతోధికంగా సాయం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఈఓ జయకుమార్, టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహయాదవ్, టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మబ్బు దేవనారాయణ రెడ్డి,క్లస్టర్ ఇన్చార్జీలు పులుగోరు మురళీ, ఆర్సీ మునికృష్ణ,శ్రీధర్ వర్మ, మహేష్ యాదవ్, భరణి యాదవ్, దొడ్డారెడ్డి రామకృష్ణా రెడ్డి, దొడ్డారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, గంజి సుధాకర్ రెడ్డి,బిజెపి రాష్ట్ర అధికారప్రతినిధి సామంచి శ్రీనివాస్, గుండాల గోపినాథ్, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, కార్పోరేటర్ నరసింహాచ్చారి, నగర అధ్యక్షులు రాజా రెడ్డి, కీర్తన, బాబ్జీ, హరిశంకర్, ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, ఆర్కాట్ కృష్ణయ్య, నెలవాయి మురళీ, రాజేష్ యాదవ్, మునస్వామి, సాని శ్రీనివాస్, పవన్ కుమార్, మోహన్ రాయల్, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులకు ప్రాదాన్యత ఇవ్వాలి




### మల్కాజిగిరి టిడబ్ల్యూజేఎఫ్ కార్యవర్గ సమావేశం తీర్మానం

**మల్కాజిగిరి, నవంబర్ 26 (నిఘా న్యూస్):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మల్కాజిగిరి నియోజక వర్గం మొదటి కార్యవర్గ సమావేశం మల్లేష్ గౌడ్ అధ్యక్షతన ఆనంద్ బాగ్ చాణక్యపురి %శ్రీ%లో మంగళ వారం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర నాయకులు ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నియోజక వర్గంలో యూనియన్ నిర్మాణం, జర్నలిస్టు కుటుంబాల సంక్షేమ సమస్యలపై చర్చించారు. పనిజేసే జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలన్ని వర్తించాలని అందుకు ప్రభుత్వం ప్రజానాయకులు చర్యలు తీసుకోవాలని టిడబ్ల్యూజేఎఫ్ నియోజక వర్గం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి సత్య, ఉపాధ్యక్షులు సాంబశివారెడ్డి, సుధాకర్, గుంటి సహదేవ్, ఎల్లాగౌడ్ తదితరులు ఉన్నారు.




బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల.జిల్లా కేంద్రంలోని బీసీ స్టడీ సర్కిల్ లో భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహనీయుడు రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలు సమర్పించి వారిని స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టడీ సర్కిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
*-సిరిసిల్ల, నవంబర్ 26 (నిఘా న్యూస్):*

## సిపిఎం నేతకు నివాళులర్పించిన నేతలు



**వలిగొండ, నవంబర్ 26 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోపరాజుపల్లి సిపిఎం సీనియర్ నాయకులుగాజుల వెంకటేశం అకాల మరణంతో నివాళులర్పించిన సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, ఉద్యమకారుల రాష్ట్ర కన్వీనర్ శీలం స్వామి గౌడ సంఘం రాష్ట్ర నాయకులు గాజుల ఆంజనేయులు సిపిఎం గ్రామ కార్యదర్శి ఏనుగుల నరసింహ సిపిఎం గ్రామ నాయకులు వివిధ పార్టీ నాయకులు డప్పు కళాకారుల బృందం అంతిమయాత్ర సాగించారు.

## మాలల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ



**ధర్మపురి, నవంబర్ 26 (నిఘా న్యూస్):** ధర్మారం మండల కేంద్రంలో అంబేద్కర్ మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని మాల ఉపకులాల మండల కన్వీనర్ ఓరెం చిరంజీవి విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ 1 న నిర్వహించనున్న మాలల సింహగర్జనహాలో మాల ఛలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్లు ఐతె వెంకటస్వామి, తాళ్ల తిరుపతి,గంధం మైపాల్, పొనగంటి కిషన్, ధర్మారం మండల మాల సంఘం నాయకులు కాడే సూర్యనారాయణ, దేవి జనార్ధన్,రాజ లింగయ్య, అంజయ్య,రమణ, లక్ష్మీరాజం, మల్లేశం, అఖిల్, బొడ్డు రాములు, మొగిలి,సత్యం, గంధం నారాయణ, అంజయ్య,సూర వెంకటేశం,భారత స్వామి, మద్దెల నర్సయ్య, శేనెల్లి సాయి, కొత్తపల్లి స్వామి, సోగల మురళి, కోమల్, తదితరులు పాల్గొన్నారు.

## ప్లాంటేషన్స్ తనిఖీ చేసిన సీసీఎఫ్ భీమా నాయక్




**అశ్వారావుపేట, నవంబర్ 26 (నిఘా న్యూస్):** అశ్వారావుపేట, దమ్మపేట ఫారెస్ట్ రేంజ్ పరిధిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీసీఎఫ్ భీమా నాయక్, డిఎఫ్ఓ కృష్టగౌడ్, ఎఫ్డీఓ దామోదర్ రెడ్డి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా అశ్వారావుపేట, దమ్మపేట రేంజ్ పరిధిలోని పలు అటవీ మొక్కల ప్లాంటేషన్స్ ను స్థానిక రేంజ్ అధికారులతో కలిసి పరిశీలించారు.అటవీ రక్షణ, అటవీ అభివృద్దే ప్రథమ ధ్యేయంగా పనిచేయాలని,అటవీశాఖ అధికారులు నిరంతరం అటవీ ప్రాంతంలో గస్తీ నిర్వహిస్తూ అటవీభూమి,కలప ఆక్రమణకు గురికాకుండా పలు సూచనలు చేశారు.

## బీజేపీ కార్యాలయంలో రాజ్యాంగ వేడుకలు
### ప్రపంచంలో మన రాజ్యాంగానికి ఎనలేని విలువ



**వేములవాడ, నవంబర్ 26 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో బిజెపి కార్యాలయంలో భారత రాజ్యాంగ 75వ సంవత్సరాల దినోత్సవం సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం భారతదేశ ఖ్యాతికి ప్రపంచ దేశాలు భారత రాజ్యాంగనికి గౌరవం ఇస్తున్నాయని అన్నారు. భారతీయ జనతా పార్టీ ఒక్కటే అంబేద్కర్ ఆలోచన విధానాలను అమలు పరిచే విధంగా చర్యలు చేపడుతుందని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం రాజ్యాంగానికి అనుగుణంగా ప్రజలకు సేవ చేస్తుందని ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయాలకు అనుకూలంగా నడవాల్సిన అవసరం ఉందన్నారు.




## రాజ్యాంగం భారత జాతి జీవన విధానం

**ధర్మ గ్రంథంతో పాటు ప్రతి ఇంట్లో రాజ్యాంగ గ్రంథం ఉండాలి**

**తెలంగాణ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో పలువురు వక్తలు**

**హైదరాబాద్, నవంబర్ 26 (నిఘా న్యూస్):** ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా గుర్తింపు పొందిన మన భారత రాజ్యాంగమని ప్రముఖ న్యాయశాస్త్ర ప్రొఫెసర్, తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణ రెడ్డి అన్నారు. తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో జాతీయ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ప్రతి ఇంట్లో ధర్మ గ్రంథంతో పాటు భారత రాజ్యాంగం ఉండాల్సిన అవసరం ఉందని, ప్రతి పౌరుడు రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలని, గ్రామీణ ప్రాంతాల్లో చట్టం కల్పించిన హక్కులను తెలియజేయాలన్నారు. తెలంగాణ మానవ హక్కుల కమిషన్ మాజీ చైర్మన్, హైకోర్టు రిటైర్డ్ జడ్జి డాక్టర్ జస్టిస్ డాక్టర్ జి.చంద్రయ్య మాట్లాడుతూ ప్రజల్లో రాజ్యాంగం విలువ పట్ల అవగాహన పెంచడంతో పాటు రాజ్యాంగ స్ఫూర్తిని పెంపొందించేలా న్యాయవాదులు, మేధావులు కృషి చేయాలన్నారు. హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ పిఎస్ నారాయణ మాట్లాడుతూ రాజ్యాంగం అంటే కేవలం రాత ప్రతి కాదని ఒక జాతి జీవన విధానం అని దేశమంతటికి నిరంతర చైతన్య స్ఫూర్తి అని అన్నారు. తెలంగాణ హైకోర్టు మాజీ ప్రభుత్వ లీడర్ డిఎల్.పాండు మాట్లాడుతూ అంబేద్కర్ నేతృత్వంలో రూపొందించిన భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యం దేశాలకే దిక్సూచి అనడంలో సందేహం లేదన్నారు. తెలంగాణ మేధావులు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ స్వాగత ఉపన్యాసం చేస్తూ గత 40సంవత్సరాలుగా చేసిన కార్యక్రమాల నివేదికను సమర్పించారు.

## వేములవాడలో ప్రజాపాలన విజయోత్సవం

**అభివృద్ధి పనుల జాతరలో బ్రిడ్జి నిర్మాణ పనులకు భూమి పూజ**



**వేములవాడ, నవంబర్ 26 (నిఘా న్యూస్):** కొనరావుపేట మండలం కొలనూరు గ్రామంలో ప్రజాపాలన విజయోత్సవ జాతరలో కోటి 90 లక్షలతో కొలనూరు రామన్నపేట మధ్య రోడ్డు బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలసి శంకుస్థాపన చేశారు ఈకార్యక్రమంలో పలువురు గ్రామస్తులు నాయకులు వున్నారు.

## ప్రమాదపు అంచున 100ఏళ్ల పురాతన భవనం



**న్యాన్‌కింగ్ చైనీస్ రెస్టారెంట్ ను కూల్చివేయండి**

**జిహెచ్ఎంసీ అధికారులకు స్థానిక ప్రజల ఫిర్యాదు**

**సికింద్రాబాద్, నవంబర్26 (నిఘా న్యూస్):** సికింద్రాబాద్ ఎస్పి రోడ్డులోని ఓ భవనం శిథిలావస్థకు చేరింది. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. పార్క్‌లేన్‌లోని న్యాన్‌కింగ్ చైనీస్ రెస్టారెంట్ శిథిలవస్థలో ఉందని సీనియర్ సివిల్ ఇంజనీర్ల అధికారుల బృందం రిపోర్ట్ ఇచ్చారు. ఏ చిన్నపాటి భూకంపం సంభవించినా, భారీ వర్షాలు కురిసినా ఈ భవనం కూలిపోయే ప్రమాదం ఉంటుందని ఈ రిపోర్ట్‌లో స్పష్టంగా తెలిపారు. ఈ భవనం 100 సంవత్సరాల పూరాతనమైనదని, ఈ భవనం నివాసయోగ్యం కాదని నిపుణులు ఈ రిపోర్ట్‌లో వెల్లడించారు. అలాగే భవనంపై వర్షం సమయంలో నీరు నిల్వ వల్ల, అనేక చోట్ల నెర్రెలు చీలడం వల్ల ఈ భవనం మరింత ప్రమాదకరంగా మారింది. 2012లో ఇదే భవనం పైకప్పు కూలడం వల్ల న్యాన్‌కింగ్ చైనీస్ రెస్టారెంట్ చెఫ్ మరణించారు, రెస్టారెంట్ యజమానికి గాయాలయ్యాయి. భవనం ఏ క్షణమైనా కూలిపోవచ్చు అన్న భయంతో పలు చోట్ల, భవనం మూలల్లో ఇనుప స్తంభాలను ఏర్పాటు చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న రెస్టారెంట్ యజమానిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి. ప్రమాదకరమైన ఇలాంటి భవనంలో రోజు వందల మంది వచ్చే సికింద్రాబాద్ ఎస్పి రోడ్డు పార్క్‌లేన్‌లోని న్యాన్‌కింగ్ చైనీస్ రెస్టారెంట్‌ను తక్షణమే సీజ్ చేసి భవనాన్ని జిహెచ్ఎంసీ అధికారులు కూల్చివేసి, మరో భారీ ప్రాణనష్టం జరగకుండా చూడాలని స్థానికులు అధికారులను కోరారు.

# వర్గీకరణతో... దళితులను విడగొట్టిన బిజెపి

- దళితుల మధ్య చిచ్చుపెట్టి, జీవితాలతో చెలగాటం
- మేడ్చల్ కు చేరుకున్న మాలల మహా పాదయాత్ర
- దళితుల ఐక్యత కోసం రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ పాదయాత్ర



**మేడ్చల్, నవంబర్ 26(నిఘా న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ప్రయత్నంతో మాల, మాదిగల మధ్య చిచ్చు పెట్టేందుకు చూస్తుందని జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో వేయి కిలోమీటర్ల పాదయాత్ర మంగళవారం మేడ్చల్ జిల్లాకు చేరుకుంది. ఎల్లంపేట గ్రామ శివారులో జిల్లాకు పాదయాత్రగా చేరుకున్న మాల మహానాడు నాయకులు వేదికను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, ఉపాధ్యక్షుడు బేరి ఈశ్వర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ అనే పేరుతో దళితులను విడగొట్టి దళితుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయని పిల్లి సుధాకర్ మండిపడ్డారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలని తక్షణమే విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తెలుగు రాష్ట్రాలలో ఏ ఒక్కరు కూడా చేయని విధంగా మాల మహా పాదయాత్ర గత నెల 25వ తేదీన భద్రాచలంలో ప్రారంభమై 35 నియోజకవర్గాలు, 16జిల్లాల మీదుగా కొనసాగిందని తెలిపారు. మందకృష్ణ మాదిగ ప్రధాని మోడీ చేతిలో కీలు బొమ్మలాగా మారి దళితులను, మాలలను అవమాన పరుస్తున్నటువంటి తీరు సరికాదన్నారు. రాష్ట్రంలో మాలలు తక్కువ ఉన్నారని, మాలలు మాదిగలను దోచుకుంటున్నారని చెబుతూ చేస్తున్న ప్రచారం ఎవరు నమ్మకూడదని ఆయన చెప్పారు. డిసెంబర్ 1న హైదరాబాద్ జింఖానా గ్రౌండ్స్ జరగనున్న మాలల సింహ గర్జన కార్యక్రమాన్ని రాష్ట్రంలో ఉన్నటువంటి మాల కులస్తులు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా పిల్లి సుధాకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు ఉద్దండపురం సత్యనారాయణ, నాగభూషణం,జకట దేవ, బైరి సంజీవయ్య, దుడ్డు సంజీవ, కొలా వెంకటేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన విజయోత్సవం



**సిద్దిపేట, నవంబర్ 26 (నిఘా న్యూస్):** రాజ్యాంగ దినోత్సవం రోజునే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంను ప్రారంభించి నేటికి మొదటి వసంతం విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం మంగళవారం తెలంగాణ వ్యాప్తంగా ప్రజా పాలన ప్రజావిజయోత్సవాలను గ్రామ గ్రామాన విజయవంతం చేశారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో జరుపుకున్న ప్రజా పాలన, ప్రజా విజయోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎమ్ మనుచౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మను చౌదరి దుద్దెడ రైల్వే బిడ్జి నుండి బంధారం గ్రామం వరకు ఎం ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులతో 1.5 కిలోమీటర్ల మేరకు మట్టి రోడ్డు నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం మహనీయులను స్మరించుకొని రాజ్యాంగ పీఠికను చదివి వినిపించారు. గ్రామీణ ప్రాంతాల్లో వసతులను పెంచేందుకు ఎం ఎన్ ఆర్ ఈ జి ఎస్ ద్వారా వ్యవసాయ, వ్యవసాయేతర పనులను చేపట్టడంతో పాటు, కూలీలను పెంచి100 రోజుల పని దినాలను విజవంతంగా పూర్తి చేయించే బాధ్యత ఎం ఎన్ ఆర్ ఈ జి ఎస్ అధికారులదేనని అన్నారు. ఉపాధి హామీ కూలీలు గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలను బాధ్యతగా సంరక్షించి పచ్చదనాన్ని పెంపొందించడంలో కృషి చేసిన కూలీలను శాల్వతో సన్మానించారు. ప్రజా పాలన విజయోత్సవంలో జిల్లా వ్యాప్తంగా ప్రజా ప్రతినిధుల భాగస్వాములై విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

◆ ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, సెట్విన్ అధికారి అమినా, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి చక్రపాణి, ఉపాధిహామీ కూలీలు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

◆ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన విజయోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం జప్తి నాచారం గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని మంగళవారం ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ ప్రత్యేక అధికారి ఇందిర, కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామానికి మంజూరైన అభివృద్ధి నిధులతో హరుహులైన లబ్ది దారులకు పశువులపాక షెడ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముస్త్యాల కనకయ్య, అంగన్ వాడి టీచర్ ముస్త్యాల శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ముస్త్యాల నర్సిములు, ఎమ్.విష్ణు, వి.శ్రీనివాస్, మల్లేశం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మాల తీసేసి పాఠశాలకు రావాలి

**క్రిస్టియన్ ఉపాధ్యాయుడి హెచ్చరిక**

**పాఠశాల ముందు స్వాముల ధర్నా**



**పెబ్బేరు, నవంబర్ 26 (నిఘా న్యూస్):** అయ్యప్ప మాల ధరించిన విద్యార్థిని అయ్యప్ప డ్రెస్సులో పాఠశాలకు రావద్దని పెబ్బేరు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ సోషల్ ఉపాధ్యాయుడు (సినోజ్ క్రిష్టియన్) హెచ్చరించడంతో తలెత్తిన వివాదం పాఠశాల కరస్పాండెంట్ క్షమాపణ చెప్పడంతో సద్దుమణిగింది. మహబూబ్ నగర్‌కు చెందిన విద్యార్థి స్థానిక ప్రైవేట్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. అతను గత 30రోజుల క్రితం అయ్యప్ప మాల ధరించి రోజూ స్కూలుకు వెళ్తున్నాడు. క్రిస్టియన్ మతానికి చెందిన పాఠశాల సోషల్ ఉపాధ్యాయుడు సీనోజ్ విద్యార్థిని పిలిపించుకుని అయ్యప్ప మాల డ్రెస్ తీసేసి చెంబులో వేయాలని స్కూల్ యూనిఫాంలో రావాలని హెచ్చరించడంతో తోటి అయ్యప్ప స్వాములకు ఆ విద్యార్థి చెప్పడం జరిగింది. ఉపాధ్యాయుడి వ్యాఖ్యలను ఖండిస్తూ వారు మంగళవారం రాత్రి పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయుడిని నిలదీశారు. పాఠశాల ఎదుట ధర్నాకు దిగారు. పాఠశాల కరస్పాండెంట్ రాఘవేందర్ గౌడ్ అయ్యప్ప మాలదారులతో మాట్లాడుతూ తమకు, తమ సిబ్బందికి ఎవరిని ద్వేషించే ఉద్దేశం లేదని ఈ ఘటనతో ఎవరైనా మనస్తాపానికి గురైతే మమ్మల్ని క్షమించాలని కోరారు. క్రిస్టియన్ మతానికి చెందిన ఉపాధ్యాయుడి వ్యాఖ్యలను వివాదం చేయాలన్న ఉద్దేశం తమకు లేదని ఆ ఉపాధ్యాయుడిని పాఠశాల నుంచి పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి తగాదాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## ఏసీబీ వలలో ఘట్కేసర్ విద్యుత్ ఏఇ

**లంచం డిమాండ్ చేసి పట్టుబడిన ఏఈ, లైన్ ఇన్ స్పెక్టర్**



**ఘట్‌కేసర్, నవంబర్ 26 (నిఘా న్యూస్):** విద్యుత్ వైర్లను పాత పోల్ నుండి కొత్త పోల్ కు మార్చేందుకు మధ్యవర్తి ద్వారా లంచం డిమాండ్ చేసిన ఘట్ కేసర్ ఏఈ, లైన్ ఇన్ స్పెక్టర్ల ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న సంఘటన ఘట్ కేసర్ లో జరిగింది. ఏసీబీ రంగారెడ్డి రేంజ్ డీఎస్పీ అనంద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఘట్ కేసర్ మండల విద్యుత్ కార్యాలయంలో ఏఈ (ఆపరేషన్)గా బలరాం నాయక్, లైన్ ఇన్ స్పెక్టర్ గా బి హేమంత్ నాయక్‌లు పని చేస్తున్నారు. ఇటీవల ఓ వ్యక్తి తన ఇంటి సమీపంలోని 11కేవీ వైర్ ను పాత పోల్ నుండి కొత్త పోల్ కు మార్చటంతో పాటు సైడ్ ఆర్మ్‌ను మరోక పోల్ కు ఇన్ స్టాల్ చేయడానికి ఆశ్రయించాడు. అధికారికంగా ఆమోదించేందుకు గాను ఇరువురు అధికారులు లంచం డిమాండ్ చేశారు. ఏఈ (ఆపరేషన్స్) ఏఈ బలరాం నాయక్ రూ.10 వేలు డిమాండ్ చేయగా, లైన్ ఇన్ స్పెక్టర్ బి హేమంత్ నాయక్ రూ.5 వేలను యంనంపేట కు చెందిన మధ్యవర్తి బి. మహేష్ ద్వారా డిమాండ్ చేశారు. ఏఈ, లైన్ ఇన్ స్పెక్టర్ లు డిమాండ్ చేసిన రూ.15 వేల నగదును మంగళవారం మధ్యాహ్నం అందజేయగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అధికారుల డిమాండ్ మేరకే లంచం తీసుకున్నట్లు చెప్పటంతో పాటు ఆధారాలు లభించటంతో ఏఈ బలరాం నాయక్, లైన్ ఇన్ స్పెక్టర్ హేమంత్ నాయక్, మధ్యవర్తి బి. మహేష్ లను అరెస్టు చేసినట్లు తెలిపారు. నిజాయితీగా ఉండాల్సిన అధికారులు తమ అధికారిక అనుకూలతను చూపి ఫిర్యాదు దారు నుండి లంచం డిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏఈ బలరాం నాయక్, లైన్ ఇన్ స్పెక్టర్ హేమంత్ నాయక్, మధ్యవర్తి బి.మహేష్ లను అరెస్టు చేసి రిమండ్‌కు తరలించనున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఏసీబీ అధికారులు పేర్కొన్నారు.

## జాతీయ స్థాయి... షూటింగ్ బాల్ పోటీలలో రాణించండి

**ప్రముఖ న్యాయ వాది జి. శ్రీధర్ రెడ్డి**




**కర్నూల్, నవంబర్ 26 (నిఘా న్యూస్):** నవంబర్29 నుంచి డిసెంబర్ ఒకటవ తేదీ వరకు బీహార్ రాష్ట్రంలోని గయా పట్టణంలోని కాల్ చక్రా క్రీడా మైదానంలో జరగనున్న 43 వ జాతీయ స్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీల లో పాల్గొనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జట్టు మంగళవారం కర్నూల్ నుంచి బయలుదేరింది. ఈ సందర్భంగా రాష్ట్ర జట్టుకు అభినందనలు తెలియజేసి క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ జాతీయస్థాయి పోటీలలో కూడా రాణించాలని ప్రతిభ గల క్రీడాకారులకు ఆర్థిక ప్రోత్సాహం అందిస్తానని జి.శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ క్రీడాకారులకు సహాయం చేయడానికి ఎల్లప్పుడు ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర షూటింగ్ బాల్ ప్రధాన కార్యదర్శి పరుశ రాముడు, జిల్లా కార్యదర్శి నాగరాజ్, వ్యాయామ ఉపాధ్యాయులు చిన్న సుంకన్న, యోగ కార్యదర్శి ప్రభాకర్, డి.ఎస్.ఏ. సిబ్బంది శేషఫణి, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

**బాలుర జట్టు:** ఎం.శరత్ కుమార్ రెడ్డి (నంద్యాల), ఎం.పరమేష్ నాయక్ (అన్నమయ్య), ఆర్.మునియగ్నేష్ (తిరుపతి), బి.రామ్ చరణ్ నాయక్ (చిత్తూరు), టి.అమర్నాథ్ రెడ్డి (చిత్తూరు), బి.ధనుష్ చౌదరి(సత్యసాయి),బి.షణ్ముఖ (అన్నమయ్య),ఎస్.భార్గవ్ (పల్నాడు), జడ్. మెటేశ్వర్ నాయక్ (అనంతపూర్),వి.వెంకట శ్రీరామ్ (ప్రకాశం), ఎస్.యశ్వంత్(కర్నూలు), ఎస్.కే.హనీఫ్ (బాపట్ల), కోచ్:ఎన్. పరమేశ్వర రెడ్డి. మేనేజర్: మధుసూదన్.

**బాలికల జట్టు:** బి.తేజేశ్విని(అనంతపూర్), డి.జాన్సి లక్ష్మీ (సత్యసాయి),ఏ.లోహిత (తిరుపతి), కె.మధుమిత (తిరుపతి),టీ. బేబీ ప్రియా (చిత్తూరు), మ్.హేమ (చిత్తూరు),పి.ప్రసన్న మనిదీప్తి (ప్రకాశం), పి. వర్షిణి (ప్రకాశం), డి.దీపిక (కర్నూలు), ఎం.మనీషా (నంద్యాల),పి. బెకుల (బాపట్ల) టీ. జనిత (చిత్తూరు), కోచ్ బి. చంద్రలేఖ. మేనేజర్ నాగేశ్వరి.

## రాకొండలో ఇసుక డంపులు సిజ్

- ఫలించిన నేనుసైతం పోరాటం
- ఇసుక డంపులు సిజ్ చేసిన మరికల్ తహసీల్దార్ జమీల్
- మరికల్ ఏఎస్ఐకు 50 ట్రిప్పుల ఇసుక అప్పగింత
- సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణ్ కుమార్





దీడ్డి ప్రవీణ్ కుమార్

**దేవరకద్ర, నవంబర్ 26 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా మరికల్ మండలం రాకొండ గ్రామంలో గత కొంతకాలంగా ఇసుక మాఫియా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తుందని సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణ్ కుమార్ చేస్తున్న పోరాటం ఫలించింది. రాకొండ గ్రామంలో ఇసుక మాఫియా పట్టపగలు ఇసుకను అక్రమంగా తరలిస్తున్న పట్టించుకోవడం లేదని సామాజిక కార్యకర్త ప్రవీణ్ చేస్తున్న పోరాటానికి మంగళవారం ఎట్టకేలకు ఫలితం దక్కింది. ఈ నేపథ్యంలోనే రాకొండ గ్రామంలో అక్రమ ఇసుక డంపులను మరికల్ తహసీల్దార్ జమీల్, ఆర్ఐ సుధాకర్ రెడ్డిలు మంగళవారం సిజ్ చేశారు. అనంతరం సిజ్ చేసిన 50 ట్రిప్పుల ఇసుకను మరికల్ ఏఎస్ఐకు అప్పగించారు.

**ఇసుక అక్రమ రవాణాను అడ్డుకుంటాం**

నారాయణపేట జిల్లా మరికల్ మండలంలో రాకొండ గ్రామంలో ఇసుక మాఫియా మళ్లీ,మళ్ళీ రెచ్చిపోతున్నా అడ్డుకోవాల్సిన పోలీస్, మైనింగ్,రెవిన్యూ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టుగా,తాపీగా చోద్యం చూస్తున్నారని సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణ్ కుమార్ విమర్శించారు. అంతేకాకుండా గతంలో ఇసుక మాఫియాకు కొందరు స్థానిక పోలీసులు,రెవిన్యూ అధికారులు కొమ్ముకాస్తున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు వెల్లువేత్తయని అయన ఆరోపించారు. రాకొండ ఇసుక మాఫియాను అడ్డుకుంటామని, ఇసుక మాఫియాపై వాల్టా చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టును ఆశ్రయిస్తామని సామాజిక కార్యకర్త, నేనుసైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు దిద్ది ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# ప్రొద్దుటూరులో టిడిపి నేతల ఇష్టా రాజ్యం

**మాజీ ఎమ్మెల్యే రాచమలు శివప్రసాద్ రెడ్డి మండిపాటు**

**ప్రొద్దుటూరు, నవంబర్ 26 (నిఘా న్యూస్):** టిడిపి నాయకులు నిష్పక్షపాతంగా వ్యవహరించలేరా అని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమలు శివప్రసాద్ రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి నివాసంలో ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టిడిపి నాయకులు ప్రొద్దుటూరులో టిడిపి నాయకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇక్కడ అంబేద్కర్ రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వంలో టిడిపి నాయకులు మహేశ్వర రెడ్డి ప్రొద్దుటూరు లోనే కాక పులివెందుల, కమలాపురంలో కూడా పనులు చేశారని, తమ ప్రభుత్వంలో అటువంటి భేదాలు లేవని వివరించారు. సోమవారం కడపలో రాజుపాలెం మండలానికి సంబంధించి రెండు వర్కులు ఒకటి ఆరు కోట్లు, ఒకటి ఐదు కోట్లు, ఈ రెండు టిడిపి ప్రభుత్వంలో శాంక్షన్ కాలేదని, గతంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు తాను అధికారులతో మాట్లాడి మంజూరు చేయించిన పనులు కాగా, అవి ఈ ప్రభుత్వంలో అవి టెండర్ కు వచ్చాయని, ప్రజలకు రోడ్డు అందుబాటులోకి వస్తే ప్రజలకు మేలు జరుగుతుందని సంతోషించే వాళ్ళు వైసిపి నాయకులని వివరించారు. కానీ వీటి టెండర్ విషయంలో టిడిపి నాయకుల తీరు సరైంది కాదన్నారు. టెండర్లు వైసిపి వారు గాని, రాజకీయాలకు సంబంధించిన వారు గానీ టెండర్ వేయకూడదని, కానా టిడిపి వారు తమ ప్రభుత్వమొచ్చింది ఈ రాజ్యం మాదే, తమ ఎమ్మెల్యే అధికారంలోకి వచ్చాడని, తామే టెండర్లు వేస్తాం, తామే ఎక్సెస్ వేస్తాం అన్నట్లు వ్యవహరించారని తెలిపారు. లెస్ వేసిన వారికి పని రాదు ఎక్సెస్ వేసిన వారికి పని వస్తుందన్నారు. గతంలో ఎమ్మెల్యే వరద ఎవరైనా లెస్ కు వేయాలని నీతి మాటలు చెప్పారని, కానీ ప్రస్తుతం వారే పోటీ వేసి ఐదు శాతం అదనంగా వేశారని ఆరోపించారు. లెస్ వేసిన వారికి కాదని ఎక్సెస్ వేసిన వారికి ఇచ్చారని తెలిపారు. ఎందుకు రాజుపాలెం మండలంలో ఎవరు టెండూల్ వేయకూడదని ప్రశ్నించారు. రాజుపాలెం మండలానికి సంబంధించి మాజీ మండలాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి టెండర్లు వేశారని, అర్హత కలిగిన కాంట్రాక్టర్ నుంచి షెడ్యూల్ ఇవ్వకుండా ఒక్కొక్కరికి 22 సార్లు ఫోన్ చేశాడు బెదిరిస్తున్నాడని కాంట్రాక్టర్ చెప్పారన్నారు. తమ పార్టీకి సంబంధించిన వారు కూడా బిల్లులు నిలబెడతారని షెడ్యూలు ఇవ్వడం లేదు బిల్లులు ఇవ్వరని చెబుతున్నారని వివరించారు. ఇప్పటికైనా టిడిపి నాయకులు ఇటువంటి చర్యలు మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా పరిషత్ చైర్మన్ జేష్ఠాధి శారద, జడ్పిటిసి జీరెడ్డి అంజనీ కుమారి, ప్రొద్దుటూరు మండలాధ్యక్షుడు సానబోయిన శేఖర్ యాదవ్, రాజుపాలెం మండల అధ్యక్షురాలు సాత్రి సలోమి, రాజుపాలెం మాజీ మండలాధ్యక్షుడు శెట్టిపల్లి ప్రభాకర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు గరిశపాటి లక్ష్మిదేవి, మన్నె సత్యం, సర్పంచులు, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.



Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com